రెండేళ్లలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం
అదే కూటమి ప్రభుత్వ విజయం
ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం...
తిరుగులేని సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్నాం

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి

: fb.com/vaartha Digital

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-6-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 132 పేజీలు: 10+4 వెల: 6.50

రెండేళ్లలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం
అదే కూటమి ప్రభుత్వ విజయం
ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం...
తిరుగులేని సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్నాం

## రెండేళ్లలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

# అదే కూటమి ప్రభుత్వ విజయం

సత్యమేవ జయతే

స్వాగతం సుస్వాగతం



ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అద్భుత సంక్షేమాన్ని అందిస్తూ, సాటిలేని అభివృద్ధిని సాధిస్తూ
ప్రజారంజక పాలన అందిస్తున్న మన కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ...

# భారీ బహిరంగ సభ

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు**

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి
**శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు**

గౌ॥ ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటి శాఖామాత్యులు
**శ్రీ నారా లోకేష్ గారు**

భాజపా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు
**శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారు**

స్థలం : దామినేడు గ్రామం, తిరుపతి | తేదీ : జూన్ 12, 2026 | సమయం : 11:00 గంటలకు

## రెండేళ్లుగా పేదల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- రెండేళ్లలో రూ.65,000 కోట్లకు పైగా పింఛన్ల పంపిణీ (ఎన్టీఆర్ భరోసా పింఛన్లు)
- ఆడపడుచులకు 4.26 కోట్ల ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు
- 23+ లక్షల కోట్ల పెట్టుబడులు... 21+ లక్షల ఉద్యోగ అవకాశాలు
- 269 అన్న క్యాంటీన్లు 9.71 కోట్ల భోజనాలు (అన్న క్యాంటీన్)
- 2 లక్షల బంగారు కుటుంబాలకు మార్గదర్శులు (P4)
- 2.90 లక్షల మంది ఆటో, టాక్సీ డ్రైవర్లకు రూ.436 కోట్ల పంపిణీ (ఆటోడ్రైవర్ల సేవలో)
- Mega DSC ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీ, 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకాలు పూర్తి
- 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు (తల్లికి వందనం)
- 46 లక్షల అన్నదాతలకు రూ.8,985 కోట్లు (అన్నదాత సుఖీభవ)
- 1.25 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.250 కోట్లు (మత్స్యకారుల సేవలో)
- 5 లక్షల ఇళ్ల పంపిణీ (మన ఇల్లు మన గౌరవం)
- 71 కోట్ల ఉచిత ప్రయాణాలు (స్త్రీ శక్తి)
- 31 లక్షల ఉచిత ప్రయాణాలు (దివ్యాంగ శక్తి)
- చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్

2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం... తిరుగులేని సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్నాం



# ఖర్గ్‌ని స్వాధీనం చేసుకుంటాం

## వరుసగా మూడో రాత్రి భీకర దాడులుచేస్తాం...

### ట్రూత్ పోస్టులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్,జూన్ 11:** ఇరాన్‌పై సైనిక చర్యలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. వరుసగా మూడో రాత్రి కూడా అమెరికా దాడులు కొనసాగుతాయని ఆయన తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ప్రకటించారు. ఇరాన్ నౌకాదళం, వైమానిక దళం, రాడార్ వ్యవస్థలు, వైమానిక రక్షణ సామర్థ్యాలు దాదాపు నిర్వీర్యమయ్యాయని పేర్కొంటూ, ఈరాత్రి ఇరాన్‌పై అమెరికా చాలా తీవ్రంగా దాడి చేస్తుందని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఖర్గ్ దీవిని తమ ఆధీనంలోకి తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ ముడి చమురు ఎగుమతుల్లో సుమారు 90శాతం ఈదీవి ద్వారానే జరుగుతుండటంతో దీనికి వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. ఇరాన్ చమురు, గ్యాస్ మార్కెట్లపై పూర్తిస్థాయి నియంత్రణ సాధిస్తామని ఆయన అన్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై అదనపు ఆత్మరక్షణ దాడులు నిర్వహించినట్లు ధృవీకరించింది. దీంతో వరుసగా రెండో రోజు అమెరికా సైనిక చర్యలు కొనసాగినట్లైంది. మరోవైపు ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లో వైమానిక రక్షణ వ్యవస్థలు యాక్టివేట్ అయ్యాయని, టెహ్రాన్ పశ్చిమ ప్రాంతాలు, ఫార్స్ ప్రావిన్స్, బందర్ అబ్బాస్, ఖేష్మ్, కిష్, ఇస్ఫహాన్ ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణి దాడులు జరిపినట్లుప్రకటించింది. అలీ అల్ సలేం, అహ్మద్ అల్ జాబర్ వైమానికస్థావరాలతో పాటు బహ్రెయిన్ లోని 'షేక్ ఈసా ఎయిర్ బేస్'ను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ వెల్లడించింది. అమెరికా ఆర్మీకి చెందిన అపాచీ హెలికాప్టర్ కూల్చివేత తర్వాత పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఏప్రిల్ 8నుంచి అమల్లో ఉన్న కాల్పుల విరమణ ఒప్పందం ఈ ఘటనతో దాదాపు కూలిపోయిందని దౌత్య నిపుణులు భావిస్తున్నారు. అమెరికా, ఇరాన్ పరస్పర దాడులతో మళ్లీ యుద్ధవాతావరణం నెలకొంది.ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రాంతీయ దేశాలు దౌత్యపరమైన పరిష్కారానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో ఖతర్ ప్రతినిధి బృందం టెహ్రాన్‌కు వెళ్లి ఇరాన్ అధికారులతో చర్చలు జరిపింది. అమెరికా సమన్వయంతో జరిగిన ఈ చర్చలు గురువారం కూడా కొనసాగుతాయని తెలిసింది. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న సైనిక చర్యల నేపథ్యంలో శాంతి చర్చల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది.

## గృహిణులు దేశ నిర్మాతలు

>> ఇంట్లో చేసే పనులతో ఆదాయం సంపాదించక పోయినంత మాత్రాన వారి పనితనానికి విలువ కట్టలేమని కాదని, సగటున కనీసం రూ.30వేలు చెల్లించాలని ఆదేశించింది. సాధారణంగా గృహిణులు చేసే పనులకు పరిహారం తక్కువగా వస్తుంటుంది. ఎందుకంటే ఈ పనిని ఇటు కూలీ పనిలాగా కాకుండా, అటు స్కిల్, నాన్ స్కిల్డ్‌పనిలాగా కాకుండామన్నారు. అందుకే పరిహారం విషయంలో గృహిణులకు తగిన న్యాయం జరగడం లేదు. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలకు అనుగుణంగా ఇకపై గృహిణులు మరణిస్తే వారి కుటుంబాలకు ప్రతి నెలా కనీస పరిహారం అందే అవకాశం ఉంది. 2001లో పంజాబ్‌లో ఒక మహిళ రోడ్డు ప్రమాదంలో మరణించింది. ఆమె తరఫున పరిహారం కోరుతూ భర్త, ముగ్గురు పిల్లలు మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. అనంతరం ఈ అంశం వివిధ కోర్టుల్లో విచారణ జరుగుతూ.. చివరికి సుప్రీంకోర్టుకు వరకు చేరింది. తాజాగా కోర్టు వారికి అనుకూలంగా, పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

## జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం

>> దేవస్థానాల్లోని పలు అభివృద్ధి పనులపైనా మంత్రి లోకేష్ పలు సూచనలు చేశారు. ఆలయాన్ని అభివృద్ధి చేసే అవకాశం జీవితంలో ఒక్కసారి మాత్రమే వస్తుందని, భక్తులు సంతృప్తి చెందేలా పక్కాప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. రూ.6 కోట్ల వ్యయంతో మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పలు జీర్ణోద్ధరణ, అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. జులై 3వ తేదీన ఆయా పనులకు శంకుస్థాపన చేయనున్నారు. దాతల నుంచి విరాళాల సేకరణపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, ఆలయ ఇఒ. కోగంటి సునీల్ కుమార్, ఎండోమెంట్ చీఫ్ ఇంజనీర్ జి.శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ మోహన్, వాస్తుశిల్పి పరమేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## వాసుదేవరెడ్డి అరెస్టు

>> శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి.కిరణ్‌కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఇడి చేర్చింది. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లోనూ ఇడి అధికారులు సోదాలు చేశారు. ఈ క్రమంలో వాసుదేవరెడ్డిని ఇడి అరెస్టుచేసింది. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇళ్లు, కార్యాలయాల్లో ఇడి అధికారులు తనిఖీలు చేసింది. ఏపీ మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్లు చేతులు మారాయన్న ఆరోపణలున్నాయి.

### తమిళనాడులో ఐదుస్థానాలకు ఉప ఎన్నికలు

**చెన్నై,జూన్ 11:** తమిళనాడులో ఖాళీగా ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభించింది. ముఖ్యమంత్రి సహా పలువురు ఎమ్మెల్యేల రాజీనామాలతో ఈ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఇటీవల ఎన్నికల్లో తిరుచ్చి ఈస్ట్, పెరంబూర్ స్థానాల నుంచి గెలిచిన విజయ్ నిబంధనల ప్రకారం తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానం ఖాళీ అయింది. దీనికి తోడు, టీవీకే ప్రభుత్వానికి విశ్వాస పరీక్షలో మద్దతిచ్చిన నలుగురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి అధికార పార్టీలో చేరారు. దీంతో మరో నాలుగు స్థానాలు ఖాళీ అయ్యాయి.

# విస్తృత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్

>> టర్లను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. వాతావరణం, పంటల స్థితిగతులు, భూగర్భ జలాల వంటి 41 రకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో విశ్లేషించి ప్రజలకు సమాచారం ఇస్తున్నాం. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్ ద్వారా ప్రభుత్వ సేవల్ని పారదర్శకంగా ప్రజల ఇంటివద్దనే అందిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో గడచిన 2యేళ్లలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. పెట్టుబడుల్ని ఆకర్షించటంలో రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, అదే సమయంలో అస్థిరమైన విధానాలు మేలు చేయవు అని పేర్కొన్నారు. అత్యుత్తమ స్థాయి మౌలిక సదుపాయాలు, వేగంగా అనుమతుల జారీ లాంటి స్థిరమైన వాతావరణం కల్పనపై దృష్టి పెట్టాలి అన్నారు. గృహ నిర్మాణం, పారిశుద్ధం, కుళాయి నీరు, వంటగ్యాస్, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ, డిబిటి లాంటి ప్రజలకు అందించాలన్నదే తమ లక్ష్యం అన్నారు. పి4 లాంటి కార్యక్రమం ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని సిఎం చంద్రబాబు వివరించారు. ప్రజల వైద్యారోగ్య పరిరక్షణకు సంజీవని అనే వినూత్న కార్యక్రమం ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం అన్నారు. ఆయుష్మాన్ భారత్‌తో అనుసంధానించటం ద్వారా ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య రక్షణ అందించటమే లక్ష్యంగా వివరించారు. యోగా, మెడిటేషన్ లాంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రజల్లోకి తీసుకెళ్లేలా మానవ వనరుల అభివృద్ధిపై దృష్టిపెట్టాం. విద్యారంగంలో ప్రాథమిక అభ్యాసం నుంచి ఉన్నత విద్య వరకూ సమూల సంస్కరణలు చేపట్టాం. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంతో పాటు ఎఐ ఆధారిత అడాప్టివ్ లెర్నింగ్ వ్యవస్థలతో ఫలితాలను మెరుగు పరుస్తున్నామని తెలిపారు. వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ మోడల్ విద్యార్థులు చదువుకుంటూనే నైపుణ్యాలు పొందుతున్నారు. నైపుణ్యం వెబ్ పోర్టల్, పిఎం సేతు ద్వారా ఎఐ, క్వాంటం టెక్నాలజీస్ లాంటి రంగాల్లో యువతను సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5 కంటే తక్కువకు పడిపోవడం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. భవిష్యత్తులో ఆర్థిక, మానవ వనరుల కొరత ఏర్పడకుండా ఎపిలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ రూపొందిస్తున్నాం. దీనిపై జాతీయ స్థాయిలో కార్యాచరణ అవసరమని అభిప్రాయపడ్డారు. వికసిత్ భారత్ 2047 రూపకల్పనలో కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర భాగస్వామ్యం అవసరమని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ లక్ష్య సాధనకు నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేసేందుకు ఎపి సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

# అక్టోబర్‌లో మెగా డిఎస్సీ

>> అమలులో పూర్తి చట్టబద్ధత, స్పష్టత, నిబంధనల అనుసరణను నిర్ధారించాల్సిన అవసరం ఏర్పడటంతో పాటు, టెట్-డిఎస్సీ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి అభ్యర్థులకు ఎటువంటి గందరగోళం లేకుండా పరిపాలనా సౌలభ్యాన్ని కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రెండు అంశాల నేపథ్యంలో నియామక ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సి రావడంతో పోస్టుల భర్తీ ఆలస్యమైనట్లు ఆయన స్పష్టం చేశారు.

**డిఎస్సీ ప్రక్రియలో పేపర్ లీకేజీకి అవకాశమే లేదు:**

డిఎస్సీ నియామక ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడిందని కోన శశిధర్ తెలిపారు. సిస్టమ్‌కు పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారిక యాక్సెస్ ఉంటుందని, కేవలం ఇద్దరు నియమిత శాశ్వత ఉద్యోగులు మాత్రమే డేటా అప్‌లోడ్ చేసే అధికారం కలిగి ఉంటారని తెలిపారు. పాస్‌వర్డులు నిరంతరం మార్చబడుతూ ఉంటాయని, అనధికార ప్రవేశానికి అవకాశం లేదని స్పష్టం చేశారు. అందువల్ల డేటా లీకేజీ లేదా పేపర్ లీకేజీకి ఎటు వంటి అవకాశం ఉందన్నారు. డిఎస్సీ ఎంపికల్లో టెట్ మార్కులకు 20శాతం, డిఎస్సీ మార్కులకు 80శాతం వెయిటేజీ ఇచ్చి జనరల్ మెరిట్ లిస్ట్ రూపొందించినట్లు ఆయన తెలిపారు. టెట్ మార్కులను ఇప్పటికే అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం కాల్ లెటర్ రావడం అంటే అభ్యర్థి ఎంపికైనట్లుగా కాదని ఆయన మరోసారి స్పష్టం చేశారు. హారిజాంటల్ రిజర్వేషన్లు, సర్టిఫికేట్ వెరిఫికేషన్, అర్హత నిర్ధారణ తదితర అంశాల ఆధారంగా తుది ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఒక అభ్యర్థికి కాల్ లెటర్ వచ్చినప్పటికీ, వెరిఫికేషన్ సమయంలో అనర్హత తేలితే తదుపరి అభ్యర్థికి అవకాశం దక్కవచ్చని వివరించారు.

**గ్రీవెన్స్ పరిష్కారానికి మూడు స్థాయిల వ్యవస్థ:**

అభ్యర్థుల అభ్యంతరాల పరిష్కారం కోసం ప్రభుత్వం మూడు స్థాయిల్లో గ్రీవెన్స్ మెకానిజాన్ని ఏర్పాటు చేసినట్లు కోన శశిధర్ తెలిపారు. జిల్లా స్థాయి పరిశీలన, రాష్ట్ర స్థాయి కమిటీ, కమిషనర్ స్థాయి తుది పరిశీలనతో అభ్యర్థుల అభ్యంతరాల పరిష్కారించడం జరుగుచున్నదన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా పరిశీలించినట్లు ఆయన వెల్లడించారు.

**ఇంటర్ కాలేజియేట్ పోటీలకు ప్రస్తుత నియామకాల్లో ప్రాధాన్యం లేదు:**

ప్రస్తుతం అమల్లో ఉన్న జీఓ ఎంఎస్ నెం.4 ప్రకారం ఇంటర్‌కాలేజియేట్ పోటీల్లో పాల్గొనడం లేదా సాధించిన విజయాలను ఉద్యోగాల కోసం అర్హతగా పరిగణించలేదని ఆయన తెలిపారు. అయితే 2012 ఆగస్టు 9న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.74 ప్రకారం నిర్వహించిన గత నియామకాలలో ఇంటర్ కాలేజియేట్ పోటీలు, ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలు, రూరల్ స్పోర్ట్స్, మహిళా క్రీడా ఉత్సవాలు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు వంటి విభాగాల్లో పాల్గొనడం లేదా పతకాలు సాధించడం కూడా ఉద్యోగ అర్హతకు పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించారు. అదే విధానం 2019లో గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సుమారు 1.20 లక్షల నియామకాలలో కూడా అమలులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

**382 మంది స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల వివరాలు ఆన్‌లైన్‌లోనే ఉన్నాయి:**

డిఎస్సీ-2025 స్పోర్ట్స్ కోటా కింద మొత్తం 382 మంది అభ్యర్థులు ఎంపిక ప్రక్రియలో భాగమయ్యారని ఆయన తెలిపారు. వీరిలో 22 మంది బంగారు పతక విజేతలు, 40 మంది రజత పతక విజేతలు, 43 మంది కాంస్య పతక విజేతలు, 275 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, జూడో, సాఫ్ట్‌బాల్, అథ్లెటిక్స్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, హాకీ తదితర 34 క్రీడా విభాగాలకు చెందిన క్రీడాకారులు ఈ ఎంపికల్లో భాగమయ్యారని ఆయన తెలిపారు.

**దుర్గయ్య కేసుపై వివరణ:**

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అభ్యర్థి అనిగి దుర్గయ్య తనకు జాతీయ క్రీడల్లో సాధించిన విజయాలున్నప్పటికీ ఉద్యోగం రాలేదని చేసిన ఆరోపణలపై ఆయన వివరణ ఇస్తూ దుర్గయ్య 32వ నేషనల్ గేమ్స్‌కు సంబంధించిన సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో అప్‌లోడ్ చేయలేదని, భౌతిక ధ్రువీకరణ సమయంలో మాత్రమే ఆ వివరాలను సమర్పించినట్లు తెలిపారు. అయితే జిఒ4, నోటిఫికేషన్ ప్రకారం నిర్దేశిత గడువులో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్లను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టమైన నిబంధన ఉన్నందున, అనంతరం సమర్పించిన పత్రాలను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యపడలేదని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థి ఆన్‌లైన్‌లో సరైన సర్టిఫికేట్‌ను సమర్పించి ఉంటే, అతని అర్హతను సంబంధిత ప్రాధాన్యత క్రమంలో పరిశీలించే అవకాశం ఉండేదని వివరించారు.

**క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం:**

స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాల కల్పన వెనుక ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవకాశాలు కల్పించడమేనని శాప్ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ భరణి తెలిపారు. క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా మరింత మంది యువత క్రీడల వైపు ఆకర్షితులవుతారని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

12-06-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, మృగశిర కార్తె
ద్వాదశి రా.7.32, అశ్వని ఉ.6.28
భరణి తె.4.04
వర్జ్యం : మ.3.06-సా.4.33
దు.ఉ.8.11-ఉ.9.03
(2) మ.12.33-మ.1.25
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** నూతన ప్రయత్నాలు నిదానంగా నెరవేరుతాయి. విలాస జీవితం సాగిస్తారు. పాతబాకీలు వసూలవుతాయి.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. దేవాలయాలను సందర్శిస్తారు. ఇంటా బయటా సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**మిథునం:** దూరపు బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. కోర్టు వివాదాల నుండి బయటపడతారు.

**కర్కాటకం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. చాకచక్యంగా వ్యవహరించి కార్యక్రమాలు పూర్తి చేస్తారు.

**సింహం:** కుటుంబ సభ్యులందరి ప్రోత్సాహం లభిస్తుంది. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.గృహ కొనుగోలు.

**కన్య :** శ్రమకు తగిన ఫలితం ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టినా ముందుకు సాగవు. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**తుల :**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండదు. కుటుంబ సమస్యలు కొంతవరకు తీరుతాయి. బంధువుల కలయిక.

**వృశ్చికం:** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు. ముఖ్య సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆ పరిచయాలు భవిష్యత్తుకు బంగారు బాటలు అవుతాయి.

**మకరం:** చాకచక్యంగా వ్యవహరించి ఎంతటి వారినైనా ఆకట్టుకుంటారు. సమస్యల నుండి బయటపడతారు. వాహనసౌఖ్యం కలదు.

**కుంభం:**రాజకీయ రంగాలలోని వారికి యోగదాయకమైన కాలం. మధ్యవర్తిత్వం లాభించదు. శుభవార్తలు అందుకుంటారు.

**మీనం:**సంతానం నాకు విద్యావకాశాలు పొందుతారు. భూముల విషయంలో నూతన అగ్రిమెంట్లు చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


# నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

>> తెలిపారు. పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సమస్యలను రాజ్యసభ వేదికగా సమర్థవంతంగా ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర స్థాయిలో మరింత సహకారం అందేలా కృషి చేయడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అంశాలను పార్లమెంట్‌లో బలంగా వినిపిస్తానని విజయ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చింతకాయల విజయ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ ప్రాధాన్యతలను సమర్థవంతంగా ప్రతిబింబిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షించారు.రాజ్యసభ సభ్యునిగా చింతకాయల విజయ్ ఎన్నిక కావడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా పలువురు పార్టీ నేతలు, ముఖ్య అనుచరులు కూడా

# కోల్‌కతాలో అగ్నిప్రమాదం

## భద్రపరిచిన నాలుగువేల ఇవిఎంలు దగ్ధం

## కుట్రకోణం దిశగా పోలీసులు దర్యాప్తు



**కోల్‌కతా,జూన్ 11:** పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఉన్న ఒక ప్రభుత్వ భవనంలో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 4,000 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఇది విధ్వంసక చర్య కావొచ్చని బెంగాల్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి చంద్రిమ భట్టాచార్య అనుమానం వ్యక్తం చేశారు. కోల్‌కతాలోని అలీపూర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రభుత్వ భవనంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనంలో ఉంచిన వేలాది ఈవీఎంలు కాలిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది దాదాపు 24 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈవీఎంలను ఉంచిన ప్రాంతంలోనే మంటలు తీవ్రంగా వ్యాపించడం పలు అనుమానాలకు తావిస్తోంది అగ్నిప్రమాదంలో దాదాపు 4 వేల ఈవీఎంలు కాలిపోయాయి. ఈ ఈవీఎంలను ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో పది నియోజకవర్గాల్లో ఉపయోగించారు. ఇది సాధారణ అగ్ని ప్రమాదంలా కనిపించడం లేదు. ఏదైనా కుట్ర జరిగిందా అనే అంశాన్ని దర్యాప్తు చేస్తున్నాం. ఫోరెన్సిక్ నివేదిక అనంతరం పూర్తి స్పష్టత వస్తుందని బెంగాల్ మంత్రి కౌశిక్ చౌధురీ తెలిపారు. దక్షిణ 24 పరగణాల యంత్రాంగం ఫిర్యాదుతో పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన వెనుక కుట్రకోణం కొట్టిపారేయలేమని కేంద్ర మంత్రిసుకాంత మజుందార్ అన్నారు. ఫోరెన్సిక్ పరీక్షలు, శాస్త్రీయ ఆధారాలతోనే నిర్ధారణకు వస్తామన్నారు. ఆభవనంలో ఉన్న ప్రభుత్వ రికార్డులు మౌలిక సదుపాయాలు భద్రతా వ్యవస్థలకు వాటిల్లిన నష్టాన్ని కూడా అధికారులు అంచనావేస్తున్నారు.



ఎన్‌డీయే సంక్షేమ సభ భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తదితరులు

# ఎన్‌డియే సంక్షేమ సభ

>> బహిరంగ సభకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సభకు విచ్చేసే వివిఐపీలు, విఐపీలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఎన్‌క్లోజర్లు, ప్రత్యేక ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. సుమారు 30 వేల మంది వరకు ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి కూడా ప్రత్యేక పార్కింగ్, సులభ ప్రవేశ ఏర్పాట్లు కల్పించినట్లు పేర్కొన్నారు. సభను తిరుపతి నగర పరిధి వెలుపల నిర్వహించడం వల్ల నగర ప్రజలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు. నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టామని తెలిపారు. సభ నిర్వహణ, భద్రతా పర్యవేక్షణ కోసం దాదాపు వెయ్యిమంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం బందోబస్తు పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి బందోబస్తు, భద్రతపై సమీక్షించారు.

# వికసిత్ భారత్‌లో యువత భాగస్వామ్యం

## నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని పిలుపు

**న్యూఢిల్లీ,జూన్ 11:** ప్రపంచస్థాయిలో ప్రధాన ఆర్థికవ్యవస్థల్లో అధికశాతం అనిశ్చితి, సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ భారత్ ఆర్థికవృద్ధిప్రపంచానికి స్ఫూర్తిగా నిలుస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. స్వవలంబన లక్ష్యం మరింత బలోపేతం కావాలని, పునరుత్పాదక ఇంధన రంగంలో అంతర్జాతీయ పద్ధతులను అమలుచేయాలని కోరారు. నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగించిన ప్రధాని కేంద్ర రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే వికసిత భారత్ లక్ష్యం సాధించగలమన్నారు. ప్రతిరాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామస్థాయిలో ఉమ్మడి సంకల్పంగా వికసిత్‌భారత్ లక్ష్యం ఉండాలని అన్నారు. భారత్‌కు అత్యంత మేలుచేసే అంశం అతిపెద్ద సంపద యువతేనన్నారు. సుమారు 70 కోట్లమంది 25 ఏళ్లలోపు యువత ఉన్నారన్నారు. ఈజనాభాను అభివృద్ధికారకులుగా మార్చేందుకు విద్య, నైపుణ్యాబివృద్ధి, సామర్థ్య, నిర్మాణ కార్యక్రమాలపై రాష్ట్రాలు దృష్టిసారించాలనికోరారు. భారత్ పలుదేశాలతో ఏర్పరుచుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ప్రయోజనాలను యువత ఎంఎస్ఎంఇ రంగం సద్వినియోగం చేసుకునేలా రాష్ట్రాలు చర్యలుతీసుకోవాలన్నారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ మూడు లకోట్లలఖ్‌పతి దీదీల సంఖ్యను ఆరుకోట్లకు పెంచేలక్ష్యంతో రాష్ట్రాలుపనిచేయాలన్నారు. వన్‌డిస్ట్రిక్ట్ వన్‌ప్రొడక్ట్ (ఒడిఒపి) కార్యక్రమాలు బలోపేతంచేసి ఎగుమతి ఆధారిత వ్యూహాలు అమలుచేయాలన్నారు. రక్షణరంగ తయారీలో భారత్‌ప్రత్యేక గుర్తింపును సాధించిందని, ఈరంగంలో అవకాశాలు సద్వినియోగం అయ్యేలా రాష్ట్రాలు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆశావహ జిల్లాల నమూనాలోనే వ్యవసాయ రంగంలో 100 జిల్లాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వికసిత్‌భారత్ 2047 లక్ష్యసాధనకు 100 రోజుల, ఐదేళ్ల కార్యాచరణప్రణాళికలు, పర్యవేక్షణ వ్యవస్థలురూపొందించాలని రాష్ట్రాలనుకోరారు. పెట్టుబడుల సాధనకు సుపరిపాలన, పారదర్శకత, మౌలిక సదుపాయాల వృద్ధి కీలకమని పేర్కొన్న ప్రధాని డేటా సెంటర్లు, కృత్రిమ మేధసు వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో అవకాశాలు వినియోగించుకోవాలన్నారు. ఎఐను సవాలుగా కాకుండా అవకాశంగామాత్రమే చూడాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే సవాళ్లపై దృష్టిపెట్టిన ప్రధాని జలసంరక్షనకు ప్రాదాన్యం ఇవ్వాలని, సహజ సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని రాష్ట్రాలనుకోరారు. ఖరీఫ్‌సీజన్‌లో రైతులు 11 లక్షల టన్నుల సేంద్రీయ ఎరువులను కొనుగోలుచేయడం స్థిరమైన వ్యవసాయంఫై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. డ్రగ్స్ వినియోగం, సైబర్ మోసాలు వంటిసామాజిక సవాళ్లు ఎదుర్కొనేందుకు సమన్వయంతో చర్యలు అవసరమన్నారు. అవగాహన సదస్సులు, సుపరిపాలనద్వారా ఈసమస్యలు అధిగమించవచ్చన్నారు. దేశంలోని 28 రాష్ట్రాలముఖ్యమంత్రులు, ఐదు కేంద్రపాలితప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పరిపాలనాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మొత్తం 28 రాష్ట్రాలముఖ్యమంత్రులు పాల్గొనడం ఇదే మొదటిసారి. సమావేశంలో మోడీ 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భాన్నిపురస్కరించుకుని ఆయనకు ప్రత్యేక అభినందనలుతెలిపారు. దేశ ఆర్థిక, ఇంధనభద్రతను బలోపేతం చేయడంలో కేంద్రానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# రూ. 9.63 కోట్ల పన్ను చెల్లించండి

## జొమాటోకు ఎపి ప్రభుత్వం నోటీసు

**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటోకు ఎపి జిఎస్‌టి (వస్తు సేవల పన్ను) విభాగం ఊహించని షాక్ ఇచ్చింది. పన్ను ఎగవేత ఆరోపణలపై ఏకంగా రూ.9.63 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నోటీసులు జారీ చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిఎస్‌టి చెల్లింపుల్లో వ్యత్యాసాలు ఉన్నాయని, తక్కువ పన్ను చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు జొమాటో మాతృసంస్థ అయిన 'ఎటెర్నల్' కు ఈ నోటీసు అందింది. వివరాల్లోకి వెళితే.. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి మధ్య కాలానికి సంబంధించిన జిఎస్‌టి లెక్కల్లో లోపాలు ఉన్నాయని ఎపి జిఎస్‌టి అధికారులు ఆరోపించారు. వాస్తవంగా చెల్లించాల్సిన దానికంటే తక్కువగా పన్ను చెల్లించారని పేర్కొన్నారు. ఈ మేరకు తమకు జూన్ 9న ఎపి డిప్యూటీ కమిషనర్ కార్యాలయం నుంచి ఆర్డర్ అందినట్లు జొమాటో మాతృసంస్థ ఎటెర్నల్ తన స్టాక్‌ఎక్స్చేంజ్ ఫైలింగ్‌లో అధికారికంగా వెల్లడించింది. జిఎస్‌టి అధికారులు జారీ చేసిన నోటీసు ప్రకారం, మొత్తం రూ.9.63 కోట్ల డిమాండ్‌లో అసలు పన్ను బకాయి రూ.6.49 కోట్లుగా ఉంది. దీనిపై వడ్డీగా రూ.2.50 కోట్లు, పెనాల్టీ కింద మరో రూ.64.87 లక్షలు కలిపి చెల్లించాలని ఆదేశించారు. ఈ నోటీసుపై కంపెనీ స్పందిస్తూ, తాము దీనిపై అప్పీల్‌కు వెళ్లనున్నట్లు స్పష్టం చేసింది. "2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి కాలానికి సంబంధించి జిఎస్‌టి డిమాండ్‌ను నిర్ధారిస్తూ కంపెనీకి 2026 జూన్ 9న ఒక ఆర్డర్ అందింది. అయితే, ఈ విషయంలో మా వాదనలో బలమైన అంశాలు ఉన్నాయని తాము విశ్వసిస్తున్నాము. కంపెనీ ఈ ఉత్తర్వుపై సంబంధిత అధికార సంస్థ ముందు అప్పీల్ దాఖలు చేస్తుంది" అని ఎటెర్నల్ సంస్థ తన ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ నోటీసుల వల్ల కంపెనీ ఆర్థిక కార్యకలాపాలపై గానీ, ఇతర కార్యకలాపాలపై గానీ ఎలాంటి ప్రతికూల ప్రభావం పడబోదని కూడా స్పష్టం చేసింది.

# టెక్కీనిపుణుల హబ్‌గా భారత్





**వాషింగ్టన్,జూన్ 11:** ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు భారత్ ఒక ప్రధాన కేంద్రంగా మారుతోంది. అగ్రరాజ్యం అమెరికా నుంచి యూరప్ దేశాల వరకు కీలకమైన స్కిల్డ్ వర్కర్ వీసా ప్రోగ్రామ్‌లలో భారతీయులే అగ్రస్థానంలో నిలుస్తున్నారని వర్క్‌ఫోర్స్ మేనేజ్‌మెంట్ సేవల సంస్థ డీల్ తాజా నివేదికలో వెల్లడించింది. చౌకగా లభిస్తారనే కారణంతో కాకుండా అరుదైన నైపుణ్యాల కొరత కారణంగానే కంపెనీలు భారత నిపుణులకు పెద్దపీట వేస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. అమెరికా జారీ చేసే హెచ్1బీ వీసాల్లో భారత్ మొదటి స్థానంలో ఉండగా, యూకే స్కిల్డ్ వర్కర్ వీసాలు, యూరోపియన్ యూనియన్ ఈయూ బ్లూ కార్డ్‌ల జారీలో రెండో స్థానంలో నిలిచింది. యూఏఈ జారీ చేసే గోల్డెన్ వీసాలు, సాధారణ ఉపాధి వీసాల్లో కూడా భారతీయులదే ఆధిపత్యం. ఇప్పటికే యూఏఈ మొత్తం జనాభాలో భారతీయులు 38 శాతం ఉండటం గమనార్హం. భారత నిపుణులను నియమించుకోవడంలో ఆస్ట్రేలియా 724 శాతం, యూకే 142 శాతం, అమెరికా 139 శాతం భారీ వృద్ధిని నమోదు చేశాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పలు దేశాల్లో స్థానిక ఉద్యోగులతో పోలిస్తే భారత వీసాదారులే ఎక్కువ జీతాలు పొందుతున్నారు. అమెరికాలో హెచ్1బీ వీసాదారుల సగటు వార్షిక వేతనం 1,40,000 డాలర్లు కాగా, అక్కడి పౌరులకు సమానమైన పాత్రల్లో 1,30,000 డాలర్లుగా ఉంది. యూకేలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోంది. ఇది నైపుణ్యానికి కంపెనీలు ఇస్తున్న విలువను సూచిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.భారత నిపుణుల కోసం జర్మనీ వంటి కొత్త మార్కెట్లు కూడా తలుపులు తెరుస్తున్నాయి. ఉద్యోగ ఆఫర్ లేకపోయినా నైపుణ్యం ఆధారంగా వీసా ఇచ్చే జర్మనీ ఛాన్సెన్‌కార్ట్ (ఆపర్చునిటీ కార్డ్) ప్రోగ్రామ్‌లో ఇప్పటివరకు జారీ అయిన పర్మిట్లలో దాదాపు మూడో వంతు భారతీయులకే దక్కాయి. ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ సేవల రంగాల్లో భారత టెక్ నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉందని నివేదిక పేర్కొంది.





epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తిరుపతి

: fb.com/vaartha Digital

రూ. 9.63 కోట్ల పన్ను చెల్లించండి 2లో

కోల్‌కతాలో అగ్నిప్రమాదం 4వేల ఇవిఎంలు దగ్ధం

Published from , Tirupathi Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-6-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 132 పేజీలు: 10+4 వెల: 6.50



## పశ్చిమాసియాలో మళ్లీ
# యుద్ధ మేఘాలు

● ఇరాన్‌పై అమెరికా భీకరదాడులు ● మినాబ్, బందర్ అబ్బాస్, సిరిక్, టెహ్రాన్‌లపైనే● ట్రంప్ ఆదేశాలమేరకు ఆత్మరక్షణ కోసమే చేశాం ● అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటన ● ఇరాన్ ప్రతీకార దాడులు తీవ్రతరం● యుఎస్ సైనిక కేంద్రాలపై బాలిస్టిక్ మిస్షైళ్లు ● జోర్డాన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్ ధ్వంసం ● గగనతలం మూసివేసిన కువైట్ ● హర్ముజ్ జలసంధి మూసివేత ● దాటేందుకు ప్రయత్నిస్తే కాల్చేస్తాం ● ఐఆర్‌జిసి తీవ్ర హెచ్చరిక ● చమురు సరఫరాకు ముప్పు● హర్ముజ్‌లో చమురు రవాణాకు 'సీక్రెట్ మిషన్': ట్రంప్




● ఒమన్ తీరంలో గల్లంతైన ముగ్గురు భారతీయుల మృతి ● అమెరికా దాడిని తప్పుపట్టిన ఇండియా ● నౌకలపై దాడులు ఆపాలని డిమాండ్ ● బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: కేంద్ర మంత్రి సర్బానంద సోనావాల్ ● మరో వాణిజ్య నౌకపై దాడి ● మంటల్లో భారత నౌక జల్‌వీర్ ● రంగంలోకి దిగిన ఒమన్ నౌకాదళం ● తీవ్రంగా ఖండించిన భారత్ ● అమెరికా దౌత్యాధికారికి సమన్లు ● దాడులు ఆందోళనకరం.. అంతర్జాతీయ నిబంధ నలకు విరుద్ధం ● ఐరాస వేదికగా భారత్ నిరసన ● ఇకపై దాడులు వద్దు.. శాంతి చర్చలు జరపాలి: ఐరాస చీఫ్ గుటెర్రెస్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. తాజాగా ఇరాన్‌పై అమెరికా దాడులు చేయడం, ప్రతిగా ఇరాన్ కువైట్, బహ్రెయిన్‌లోని యుఎస్ సైనిక స్థావరాలు లక్ష్యంగా బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. జోర్డాన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పైనా 12 బాలిస్టిక్ మిస్సైళ్లతో దాడి చేసి ధ్వంసం చేసింది. ఇలా ఉండగా, కువైట్ తన గగనతలాన్ని మూసివేసింది. మరోవైపు హర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఎవరైనా దాటాలనే ప్రయత్నిస్తే నౌకలను పేల్చివేస్తామని ఐఆర్‌జిసి తీవ్ర హెచ్చరికలు చేసింది. అటు ఒమన్ తీరంలో బుధవారం ఓ నౌకనుంచి అదృశ్యమైన ముగ్గురు భారతీయులు మృతి చెందినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. న్యూఢిల్లీలోని అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసింది. ఇదిలా ఉండగా, ఒమన్ తీరంలో భారత వాణిజ్య నౌక 'జల్‌వీర'పై దాడి జరిగింది. దీంతో నౌక అగ్నికీలల్లో చిక్కుకుంది. ఒమన్ నౌకాదళం రంగంలోకి భారత నావికులను రక్షించింది. మంటలను ఆర్పేందుకు యత్నిస్తోంది. వాణిజ్య నౌకలపై దాడులను ఐరాస వేదికగా భారత్ తీవ్రంగా ఖండించింది. దాడులు వద్దు, శాంతి కోసం చర్చలు జరపాలని ఐరాస చీఫ్ గుటెర్రెస్ విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేశారు. - వివరాలు '5'లో

ఖర్గ్‌ను స్వాధీనం చేసుకుంటాం: ట్రంప్ 2లో

## విస్తృత భాగస్వామ్యంతోనే
# వికసిత్ భారత్



కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర భాగస్వామ్యం అవసరం

నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సిఎం

స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు

ఆర్‌టిజిఎస్‌తో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల పర్యవేక్షణ

పి4తో ఆర్థిక అసమానతలు తగ్గించే చర్యలు చేపట్టాం

'మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్' యాప్ ద్వారా ప్రభుత్వ సేవల్ని ప్రజల ఇంటివద్దకే అందిస్తున్నాం

వికసిత్ భారత్‌లో యువత భాగస్వామ్యం నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని పిలుపు 2లో

**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సరళీకరణ, పాలనా సంస్కరణలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లు భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఈ విధానాలకు అనుసరణగా ముందు అడుగులు వేస్తున్నందునే గత రెండేళ్ల కాలం తీవ్ర ఆర్థిక సంక్షోభాలను అధిగమిస్తూ అభ్యున్నతి దిశలో అడుగులు వేస్తుందన్నారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి సమావేశంలో ముందుగా అభినందనలు తెలిపిన అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడుతూ పాలసీ పెరాలసిస్ నుంచి గత దశాబ్దకాలంగా భారత్ పాలసీ గ్రోత్ వైపుగా అడుగులు వేసిందన్నారు. ఇది అద్భుతమైన ప్రగతి సూచికగా భావించాలన్నారు. మోడీ హయాంలో డిజిటల్ ఇండియా, జన్ ధన్, ఆధార్, యుపిఐ, మేక్ ఇన్ ఇండియాలాంటి కార్యక్రమాలు వచ్చాయన్నారు. సరళీకరణ, పాలనా సంస్కరణలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లు భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి పరిస్థితులు ఉన్నా భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ అవతరించింది. ప్రధాని మోడీ రూపకల్పన చేసిన వికసిత్ భారత్ 2047కు ఎపి కూడా స్వర్ణాంధ్ర విజన్‌ను అనుసంధానం చేశాం. అభివృద్ధికి మానవ వనరులే పునాదిగా స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన జరిగింది. సేదరిక నిర్మూలన, నైపుణ్యం, ఉపాధి, నీటి ఇంధన భద్రత, అగ్రిటెక్, గ్లోబల్ లాజిస్టిక్స్, డీప్‌టెక్ లాంటి 10 సూత్రాలను భాగంచేశాం, ఈ లక్ష్యాలను చేరుకునేందుకు సాంకేతికత, పారదర్శక డేటా డ్రివెన్ పాలనా వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఆర్టీజీఎస్ ద్వారా కీ పెర్ఫార్మెన్స్ ఇండికే >>2

# గృహిణులు దేశ నిర్మాతలు

కుటుంబంలో వారే కీలక పాత్ర

వారు చేసే పనికి వెలకట్టలేం

పరిహారం విషయంలోనూ న్యాయం జరగడం లేదు

సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు



**న్యూఢిల్లీ,జూన్ 11:** దేశంలో గృహిణుల శ్రమపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గృహిణులు దేశ నిర్మాతలు అని, వారు చేసే పనికి కనీసం రూ.30వేలు పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రోడ్డు ప్రమాదాల్లో గృహిణులు మరణించినా, వైకల్యం సంభవించినా నెలకు కనీస పరిహారం కింద ఈ మొత్తం చెల్లించాలని సూచించింది. సుప్రీంకోర్టు జడ్జీలు జస్టిస్ సంజయ్ కరోల్, కే కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాల్లో ఎవరైనా మరణించినా లేదా వైకల్యం సంభవించినా బాధితుల ఆదాయం వంటి వివరాల ఆధారంగా కూడా ఇన్సూరెన్స్ కంపెనీలు పరిహారం అందిస్తాయి. ఈ నేపథ్యంలో ఒక కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాల్లో గృహిణులు మరణిస్తే బాధితులకు నెలకు రూ.30వేల పరిహారం అందించాలని ఆదేశించింది. గృహిణులను దేశ నిర్మాతలుగా అభివర్ణించింది. వారు ఇంటి పని చేస్తూ, పిల్లల్ని, కుటుంబ సభ్యుల్ని చూసుకుంటారని, వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని, అంతిమంగా దేశాభివృద్ధికి దోహదపడతారని కోర్టు అభిప్రాయపడింది. వారు >>2

## నేడే తిరుపతిలో ఎన్‌డిఏ సంక్షేమ సభ

సిఎం, డి.సిఎం, బిజెపి చీఫ్ రాక

**తిరుపతి,జూన్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండేళ్ళ కూటమి ప్రభుత్వం తిరుపతిలో శుక్రవారం ఉదయం నమ్మకం,అభివృద్ధి, సంక్షేమ సభజరగనుండటంతో భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్రహోంమంత్రి అనిత, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగానీ సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్ సభాస్థలిని పరిశీలించారు. శుక్రవారం ఉదయం 11గంటలకు తిరుపతికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రులు, రాయల సీమ నాయకులు హాజరుకానున్న భారీ >>2

# అక్టోబర్‌లో మెగా డిఎస్సీ

డిసెంబర్‌లో పరీక్షలు.. అభ్యర్థులు సన్నద్ధం కావాలి

2025 డిఎస్సీ ఎంపికల్లో ఎలాంటి అక్రమాలు లేవు

పారదర్శకతతోనే నియామక ప్రక్రియ నిర్వహించాం

రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ వెల్లడి



**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వం మరోసారి శుభవార్త అందించింది. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా అక్టోబర్ నెలలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు, డిసెంబర్ నెలలో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర క్రీడలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, శాప్ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ భరణితోకలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. డిఎస్సీ 2025 నియామకాలపై మరొకసారి సమగ్ర వివరణ ఇచ్చారు. డిఎస్సీ 2025 నియామకాల్లో హారిజాంటల్ రిజర్వేషన్లు, స్పోర్ట్స్ కోటా, దివ్యాంగుల కోటా అమలుపై కొంత మంది అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న సందేహాలు, సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాల్లో ఏమాత్రం నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. 2024లో నోటిపై చేసిన సుమారు 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తికాకపోవడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల మేరకు హారిజాంటల్ రిజర్వేషన్ల >>2



గురువారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్

## నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

రాజ్యసభకు నూతనంగా ఎన్నికైన చింతకాయల విజయ్

**విశాఖపట్నం, జూన్ 11, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న అనంతరం సిఎం నారా చంద్రబాబునాయుడును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనను రాజ్యసభ సభ్యునిగా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లకు చింతకాయల విజయ్ హృదయపూర్వక కృతజ్ఞతలు >>2

## లిక్కర్ స్కాం కేసు
# రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి అరెస్టు



24 వరకు రిమాండ్... చంచల్‌గూడకు తరలింపు

తెలుగు రాష్ట్రాల్లో ఇడి అధికారుల సోదాలు

మాజీ మంత్రి కారుమూరి ఇంట్లోనూ తనిఖీలు

**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వ పరిపాలనా సమయంలో చోటు చేసుకున్న మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిని ఎట్టకేలకు ఇడి అరెస్టు చేసింది. హైదరాబాద్‌లోని వారి ఇళ్లలో సోదాలు నిర్వహించిన అధికారులు ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లి ఇడి కోర్టులో వారిని హాజరుపరిచారు. కోర్టు వారికి ఈ నెల 24 వరకు రిమాండ్ విధించింది. చంచల్ గూడ జైలుకు తరలించారు.

లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఇడి అధికారులు సోదాలు చేపట్టారు. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి ఇళ్లతోపాటు హైదరాబాద్‌లోని 10 ప్రాంతాల్లో గురువారం తనిఖీలు నిర్వహించింది. వైఎస్సార్సీపి ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఇడి అధికారులు మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పిఎంఎల్ఎ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఇసిఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. కేసులో మొత్తంగా 33 మందిని నిందితులుగా చేర్చారు. మద్యంకుంభకోణంలో అన్నీతానై వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైఎస్సార్సీపి ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సిఎంఒ కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలతో పాటు ఎపిఎస్‌బిసిఎల్ మాజీ ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఎపిఎస్‌బిసిఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్‌పివై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల >>2

## మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం
# జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం



గురువారం మంగళగిరిలో దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి లోకేష్

శ్రీకృష్ణదేవరాయ మండపం పునరుద్ధరణ

యాగశాల, గంట మండపం పునర్నిర్మాణం

జులై 3న జీర్ణోద్ధరణ పనులకు శంకుస్థాపన

దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవాలయాల వైశిష్టత, ప్రాముఖ్యతను కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఎపి మానవ వనరుల శాఖమంత్రి లోకేష్ అన్నారు. ఈక్రమంలో పలు ప్రసిద్ధ దేవాలయాలకు జీర్ణోద్ధరణను చేపడుతున్నామని తెలిపారు. మంగళగిరి దిగువ సన్నిధిలోని ప్రసిద్ధ వైష్ణవ దివ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం జీర్ణోద్ధరణ, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై ఉండవల్లి నివాసంలో అధికారులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమ ప్రతిపాదనలను పవర్ పాయింట్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి లోకేష్‌కు వివరించారు. ఆలయంలోని శ్రీకృష్ణదేవరాయ మండపం పునరుద్ధరణతో పాటు యాగశాల, గంట మండపం పునర్ నిర్మాణం, వాహనశాల నూతన నిర్మాణానికి సమావేశంలో మంత్రి ఆమోదం తెలిపారు. ఆయా జీర్ణోద్ధరణ, అభివృద్ధిపనులను ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఆలయం వెలుపల >>2

## నేటినుంచి పాఠశాలలు పున:ప్రారంభం

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యార్థులకు బడి బాటకు వేళాయింది. శుక్రవారం నుంచి స్కూలు గంట మోగనుంది. విద్యార్థులు బ్యాగు తగిలించుకుని మళ్లీ తరగతులకు హాజరుకానున్నారు. నేటితో వేసవి సెలవులు ముగియడంతో ఇంతకాలం ఇంటి దగ్గర ఉన్న విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టనున్నారు. అటు అధికారులు సైతం శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లు ప్రారంభంకానున్నట్లు ప్రకటించారు. 2026-2027 ఏడాదికి పాఠశాల క్యాలెండర్‌ను సైతం విడుదల చేశారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 229 రోజులు పాటు పని చేయనున్నట్లు వెల్లడించారు. మరో 87 రోజులు సెలవు రోజులగా తెలిపారు. పనిలో పనిగా పరీక్షల షెడ్యూల్స్‌నూ విడుదల చేశారు.

వార్త

ఇరవైయేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.

న-థామస్ ఫుల్లర్

# పౌష్టికాహారలోపంలో భారతావని!

ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా పౌష్టికాహార లోపం నుండి దేశ ప్రజలను గట్టెక్కించలేకపోతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నవారు భారత్‌లో కోట్ల సంఖ్యలో ఉన్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైఐదు శాతం పైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఎంతో కాలంగా చెప్తూనే ఉన్నాయి. ఐదుసంవత్సరాల్లోపు పిల్లల్లో నలభైశాతం మంది తక్కువబరువుతో పుడుతు న్నారని, వారిలో దాదాపు ఏడెనిమిది శాతం మంది పుట్టిన ఐదేళ్ల లోపే మరణిస్తున్నారని ఎన్నోనివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన వారు ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైన సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందకపోతే అందుకు బాధ్యత వహించాల్సింది పాలక పెద్దలే. తల్లీ బిడ్డకు పౌష్టికాహారం అందివ్వలేకపోవడం కూడా పాలకుల బాధ్యతారాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా ఇప్పుడు కొత్తగాపథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్నపథకాలు ఏమేరకు అమలుచేస్తున్నారు? అర్హులైనవారిలో ఎంత మందికి అందిస్తున్నారు? అధ్యయనాలు, సమీక్షలు, సమావేశాలు నిర్వహించడమే కాదు. పర్యవేక్షణ కూడా అవసరం. ఆ పర్యవేక్షణ లోపం కారణంగానే తల్లీబిడ్డకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారిపడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగుచూసినా పటిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పౌష్టికాహార లోపం పెచ్చరిల్లి పోతున్నదనే చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహారనివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం పౌష్టికాహారంతో బాధపడేవారి సంఖ్యప్రపంచంలో ఎనభైకోట్లకుపైగా ఉంటుందని అంచనా వేశారు. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. రకరకాల నూతన పథకాలను ప్రవేశపెడు తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లల్లో తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకాన్ని (ఐసిడీఎ) ప్రవేశపెట్టింది. ఈపథకం ప్రవేశపెట్టినప్పుడు దేశవ్యాప్తంగా ఎంతోమంది నిరుపేదలకుచేయూతనిచ్చింది. కానీ రానురాను అవకతవకలు, అవినీతి కారణంగా ఈపథకం పక్కదారి పట్టిందనే చెప్పొచ్చు. అర్హులైన వారికి ఎందరికో ఇది అందకుండాపోయింది. ఎన్నో ఆరోపణలు వచ్చాయి. విచారణలు జరిగాయి. కొన్ని సంఘటనలపై చర్యలు కూడా తీసుకున్నారు. పటిష్టమైన పర్యవేక్షణ, తనిఖీలు లేకపోవడంవల్లనే ఈ పథకం ఆశించిన మేరకుఫలితాలు ఇవ్వలేకపోతున్నదనే ఆరోపణలను కొట్టివేయలేం. ఇవేకాదు ఇంకెన్నో పథకాలు ప్రవేశపెట్టారు. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం, తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈపథకాలను ఇంటర్మీడియేట్ కాలేజీల్లోకూడా ప్రవేశపెట్టాలని ఇటీవలనే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. దేశంలో కొన్నిప్రాంతాల్లో పౌష్టికాహార లోపాన్ని అధిగ మించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తున్నారు. అయినా భారత్‌లో పౌష్టికాహార లోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. ప్రపంచ ఆకలి సూచీలో మూడేళ్ల క్రితం వెల్లడించిన వివరాల ప్రకారం నూట ఇరవైఒక్క దేశాల్లో భారత్ నూట ఏడో స్థానంలో ఉంది. ఈపౌష్టికాహార లోపంకారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళలలో, చిన్నారుల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్పై శాతానికి పైగా వయసుకు తగిన ఎత్తు పెరగడం లేదు. మరో పంతొమ్మిది శాతం ఎత్తుకుతగిన బరువు ఉండడం లేదు. ముప్పైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాన్ని ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈపౌష్టికాహార సమస్యఅధికంగా ఉంది. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైఏళ్ల లోపు ఉన్న మహిళలలో దాదాపు యాభైఏడుశాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికి పైగాసూక్ష్మ పోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యాయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థద్వారాపోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తూనే ఉన్నారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక పథకాల ద్వారా ఒడిశా ప్రభుత్వం కృషి చేస్తున్నది. మరికొన్ని రాష్ట్రాల్లో కూడా పలురకాల పథకాలు ప్రవేశపెడుతున్నారు. పథకాలు, ఉద్దేశ్యాలు సక్రమంగా ఉన్నా సంతృప్తి కలిగించే విధంగాకన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలా వరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహారధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. నిల్వలు చేసుకోవడానికి అవసరమైన గోదాములు లేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికి రెండుపూటలా ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యంలేకపోవడం వల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఇవన్నీ పాలకులకు తెలియనివికావు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తపథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లో లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.



అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.

శ్రీ రమణ మహర్షి



అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.

బెంజిమెన్ ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించండి

చాగంటి, నాగపని శర్మలాంటి వారిని దూరం పెట్టండి. విద్యార్థులకువిలువలు పెంచేందుకుఒకటవతరగతి నుండి చాగంటి వారి ప్రవచనాలు బోధించేందుకు ప్రభుత్వం సిలబసు ఇచ్చింది. అయ్యా ..విద్యాశాఖామంత్రి గారు మీరు విదేశాలలో చదువుకొని వచ్చారు, మీలో శాస్త్రీయ ఆలోచనలు మెండుగా ఉంటాయి అనుకున్నాము. మరి మీరేమో విలువల కొరకు చాగంటి వారిని ఆశ్రయిస్తున్నారు. ప్రజాకవి వేమనపద్యాలు సిలబస్‌లోచేర్చండి. విద్యార్థులకు..చాగంటి సూక్తులు కాదు. సూర్యుడు చంద్రుడు భూమి తమ చుట్టూ తాము అలా అలా తిరిగే క్రమంలో ఒకదాని నీడఒకదాని మీదపడి గ్రహణాలు ఏర్పడతాయి. పాఠశాలలో ఇవి చెప్పే సైన్స్ పంతులు గ్రహణం రోజు కదలకుండా దుప్పటి కప్పుకొని పడుకునే వాళ్ళు కూడా ఉన్నారు. ఆచరణ ముఖ్యం. అలాంటి విద్యను విద్యార్థులకు నేర్పండి. శాస్త్రీయ సమాజం నిర్మించండి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఫిరాయింపుదారుల సభ్యత్వాన్ని రద్దుచేయాలి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు తీర్పు అత్యంత పవిత్రమైనది. ప్రజలు ఒకసిద్ధాంతాన్ని నమ్మి తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. అయితే ఇటీవల రాజకీయాల్లో చోటు చేసుకుంటున్న ఫిరాయింపులు ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాయి. ప్రజాప్రతినిధులు ప్రలోభాలకు గురై పక్షాలు మార్చడం ప్రజాస్వామ్య విలువలకే గొడ్డలిపెట్టు. ప్రస్తుతం ఉన్నఫిరాయింపు నిరోధకచట్టం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. ఈ చట్టంలోని లొసుగులను వాడుకుని ప్రతినిధులు స్వార్థ ప్రయోజనాల కోసం పక్షాలు మారుతున్నారు. ఒక గుర్తుపై గెలిచి మరో పక్షంలోకి వెళ్లడం ఓటర్లను మోసం చేయడమే. ఫిరాయింపులకు పాల్పడినప్పుడు సభ్యత్వం తక్షణమే రద్దు అయ్యేలా కఠిన నిబంధనలు ఉండాలి.

- కె.నాగరాజు, నల్గొండజిల్లా

### చెత్త సేకరణలో నిర్లక్ష్యం

పట్టణాలలో, గ్రామాలలో నిరంతరం ప్రయాణిస్తూ రోడ్ పైన ఎక్కడబడితే నిరుపయోగమైన ప్లాస్టిక్ కవర్లు, తినుబండారాలు, తడి చెత్త పొడి చెత్త వేస్తుంటాం. దీని వలన దానికి దగ్గరగా ఉన్న కుటుంబాలు అనారోగ్యాల పాలు అవుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నాం. కావున సిబ్బంది ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్‌లలోమాత్రమే చెత్తవేసి ప్రాణాలను కాపాడుదాం.

- ఎం. శంకర్‌రావు, హైదరాబాద్

### ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పెనుముప్పు

మానవ మనుగడలో సాంకేతిక పరిజ్ఞానం భాగమైన వేళ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెను సవాలుగా మారాయి. పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్ల వంటి పరికరాలు పనికిరాకుండా పోయినప్పుడు అవి ఇవ్యర్థాలుగా మారుతాయి. భారతదేశంలో ఈ సమస్య తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఇవ్యర్థాల ఉత్పత్తిలో అమెరికా, చైనా తర్వాత భారతదేశం మూడవ స్థానంలో ఉంది. భారతదేశం ఏటా సుమారు 3.2మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలనుఉత్పత్తి చేస్తోంది. ఇందులో కేవలం పది శాతం మాత్రమే శాస్త్రీయంగా పునర్వినియోగం అవుతోంది. మిగిలిన వ్యర్థాలు అసంఘటిత రంగం చేతుల్లోకి వెళ్లడంవల్ల విషపూరితమైన సీసం, పాదరసం, కాడ్మియం వంటి మూలకాలు నేలలోకి, నీటిలోకి చేరుతున్నాయి. దీనివల్ల శ్వాసకోశ వ్యాధులు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. కనుక ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఎంత తక్కువగా ఉంటే అంత మంచిది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బాధితులకు ఉపశమనం

ప్రకృతి విపత్తులు ఊహించుకుని సమయంలోనే కాకుండా ఎప్పుడైనా సంభవించి జనజీవితం అతలాకుతలం అవుతుంది. దీనికితోడు తుఫానుకు, అగ్నిప్రమాదాలకు నివాస గృహాలుపోయి గూడులేక, పనులు స్తంభించి కుటుంబాల రోదనతో బాధ వర్ణనాతీతం. ప్రభుత్వ పరిహారం అందేలోపున రిజర్వ్ బ్యాంక్ ప్రభావిత ప్రాంతాల అభ్యర్థులకు వారు అడగక ముందే రుణ ఉపశమన చర్యలు అమలు చేయొచ్చునని మార్గదర్శకాలు వెలువడినవి. ఈ నిర్ణయం బాధలతో ఉన్న వారిని దయతో, బ్యాంకులు ఆదుకోవడం మానవత్వం తో తీసుకున్న ఉత్తర్వు. దీనితోపాటు బ్యాంకుల సేవలను తాత్కాలిక ప్రాంగణం నుండిచేస్తారు. ఇంటిని పునర్నిర్మాణం చేయుటకు బాధితులకు ఎంతో ఉపశమనం కల్గించే విషయం.

- బి మేఘనాదం, విశాఖపట్నం

### సర్ పై అప్రమత్తంగా ఉందాం..

ఎలక్షన్ కమిషన్ ప్రవేశపెడుతున్న ఓటర్ సవరణ చట్టం పై నిరంతరం అవగాహన కలిగి ఉండి మనం అప్రమత్తంగా అర్హులుగా ఉన్న కూడా మన ఓటును తొలగించే అవకాశాలు లేకపోలేదు. అప్రమత్తంగా ఉంటేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వ్యక్తులవుతాము. మన ఓటు హక్కును మనమే కాపాడుకోవాలి. తప్పులు చూపించి తప్పించుకునే అవకాశాలు ఉన్నాయి.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి
ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# నకిలీ విత్తనాల కాటుకు రైతాంగం బలి!

*జాతీయ నేర గణాంకాల బ్యూరో ప్రకారం దేశంలో ప్రతి సంవత్సరం వేలాదిమంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2022లో దేశవ్యాప్తంగా 11 వేలకుపైగా రైతులు, వ్యవసాయ రంగానికి చెందిన వ్యక్తులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు నమోదైంది. నకిలీ విత్తనాలకు రాష్ట్రాల సరిహద్దులు లేవు. ఒక రాష్ట్రంలో తయారై, మరోరాష్ట్రంలో ప్యాక్ అయి, ఇంకో రాష్ట్రంలో రైతు చేతికి చేరుతున్నాయి. అందుకే ఇది ఒక రాష్ట్ర సమస్య కాదు, జాతీయ వ్యవసాయ భద్రతకు సంబంధించిన సమస్య. తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు తరచూ ఈకేసుల్లో ప్రస్తావనకు వస్తున్నప్పటికీ, దేశవ్యాప్తంగా నకిలీ విత్తనాల మాఫియా వేర్లు విస్తరించాయని దర్యాప్తులు సూచిస్తున్నాయి. నకిలీ విత్తనం పొలంలో పడితే పంట నష్టం, మార్కెట్‌లో అమ్మితే రైతుకు నష్టం, దాన్ని అరికట్టకపోతే దేశానికే నష్టం. అందుకే నకిలీ విత్తనాలపై యుద్ధం ప్రతి ఒక్కరి బాధ్యత.*

డాక్టర్ మోటె చిరంజీవి

వ్యవసాయ రంగంలో విత్తనం అత్యంత కీలకమైన ఉత్పాదక సాధనం. రైతు వేసే పంట భవిష్యత్తు, దిగుబడి, ఆదాయం అన్నీ విత్తనం నాణ్యతపై ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా వానాకాలం ప్రారంభమయ్యే సమయంలో రైతులు విత్తనాల కొనుగోలుకు పెద్ద ఎత్తున సిద్ధమవుతారు. ఈ అవకాశాన్ని కొందరు అక్రమ వ్యాపారులు నకిలీ విత్తనాలను మార్కెట్‌లోకి విడుదల చేయడానికి వినియోగిస్తుంటారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నకిలీ విత్తనాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, మొక్కల ఎదుగుదల సరిగా లేకపోవడం, తెగుళ్ల అధికంగా సోకడం, ఆశించిన దిగుబడి రాకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. రైతు ఒకసారి నష్టపోతే ఆ ప్రభావం మొత్తం వ్యవసాయ చక్రంపై పడుతుంది. అందుకే నకిలీ విత్తనాల నివారణకు రైతులు, అధికారులు, విత్తన విక్రేతలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. రైతులు విత్తనాలను కొనుగోలు చేసే ముందు ప్రభుత్వం గుర్తింపు పొందిన డీలర్లు లేదా లైసెన్స్ కలిగిన విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలి. విత్తన ప్యాకెట్‌పై కంపెనీ పేరు, బ్యాచ్ నంబర్, గడువు తేదీ, మొలకశాతం, ధృవీకరణ గుర్తులు ఉన్నాయో లేదోపరిశీలించాలి. ముఖ్యంగా కొనుగోలు చేసిన ప్రతి విత్తనానికి బిల్లు తీసుకోవడం తప్పనిసరి. భవిష్యత్తులో ఏదైనా సమస్య తలెత్తితే ఆ బిల్లు రైతుకు చట్టపరమైన ఆధారంగా ఉపయోగపడుతుంది. అదే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రైతులకు నాణ్యమైన విత్తనాల గుర్తింపు, నకిలీ విత్తనాల వల్ల కలిగే నష్టాలపై శిక్షణ ఇవ్వాలి. మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాలను మరింత కఠినంగా అమలు చేయడం ద్వారా మాత్రమే ఈ అక్రమ వ్యాపారాన్నిఅరికట్టగలం. నేటి పరిస్థితుల్లో రైతు కేవలం పంట సాగు చేయడమే కాకుండా వినియోగదారుడిగా కూడా అప్రమత్తంగా ఉండాలి. తక్కువ ధరకు వస్తోందని నాణ్యతను విస్మరించడం ప్రమాదకరం. నాణ్యమైన విత్తనం కొనుగోలు చేయడం రైతు హక్కు మాత్రమే కాదు, అతని భవిష్యత్తుకు భరోసా కూడా. భారతదేశ వ్యవసాయ రంగం నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, వాటిలో అత్యంత ప్రమాదకరమైనది నకిలీ విత్తనాల వ్యాపారం. రైతు పొలంలో విత్తనం నాటే క్షణం నుంచే అతని భవిష్యత్తు నిర్ణయమవుతుంది. అలాంటి విత్తనమే నకిలీగా మారితే రైతు కష్టం, పెట్టుబడి, ఆశలు అన్నీ ఒక్కసారిగా కూలిపోతాయి. ఇది కేవలం పంట నష్టానికి మాత్రమే పరిమితం కాకుండా, అప్పుల భారానికి, మానసిక వేదనకు, చివరకు రైతు ఆత్మహత్యలకు కూడా దారి తీస్తున్న సామాజిక సమస్యగా మారింది. దేశంలో ప్రతి ఏటా లక్షలాది మంది రైతులు విత్తనాలపై భారీ మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే నాణ్యతలేని లేదా నకిలీ విత్తనాల కారణంగా పంటలు విఫలమైన సంఘటనలు అనేక రాష్ట్రాల్లో నమోదవుతున్నాయి. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, కూరగాయల పంటల్లో ఈసమస్య తీవ్రంగా కనిపిస్తోంది. విత్తనాలు మొలకెత్తకపోవడం, మొక్కల ఎదుగుదల సరిగా లేకపోవడం, దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంవల్ల రైతులు తీవ్రనష్టాలను చవిచూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన వివరాల ప్రకారం,



గత కొన్నేళ్లలో పలు రాష్ట్రాల్లో భారీ మొత్తంలో నకిలీ విత్తనాలు స్వాధీనం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో నకిలీ విత్తనాల తయారీ, విక్రయాలపై కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ ఈ అక్రమ వ్యాపారం పూర్తిగా అరికట్టబడలేదన్నది వాస్తవం. అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, నకిలీ విత్తనాల వల్ల కలిగే పంట నష్టాలు రైతులను తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి. రైతు ఒక పంట కోసం అప్పులు చేసి పెట్టుబడి పెడతాడు. పంట విఫలమైతే అప్పు తీర్చలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితుల్లో అనేక మంది రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా నమోదవుతున్న రైతు ఆత్మహత్యల్లో నకిలీ విత్తనాలు ఒక పరోక్ష కారణంగా అనేక రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ప్రభుత్వ గణాంకాల్లో 'నకిలీ విత్తనాల వల్లే ఆత్మహత్య' అని ప్రత్యేకంగా నమోదు చేసే విధానం లేకపోవడం వల్ల అసలు సమస్య తీవ్రత పూర్తిగా బయటకు రావడం లేదు. జాతీయ నేర గణాంకాల బ్యూరో నివేదికలు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు చూపిస్తున్నాయి. ఈ మరణాల వెనుక అప్పులు, పంట వైఫల్యాలు, మార్కెట్ సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి అనేక కారణాలు ఉంటాయి. అయితే పంట వైఫల్యానికి నకిలీ విత్తనాలు కూడా ఒక ముఖ్య కారణంగా నిలుస్తున్నాయనే విషయాన్ని విస్మరించలేం. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం రైతులను అప్రమత్తం చేయడం సరిపోదు. నకిలీ విత్తనాల తయారీ, నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. విత్తనాల విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. నేరస్తులపై కఠిన శిక్షలు అమలు చేయాలి. అదే సమయంలో నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందించే వ్యవస్థను బలోపేతం చేయాలి. రైతు దేశానికి అన్నదాత. అతని చేతిలోని విత్తనం నాణ్యంగా ఉంటేనే దేశ ఆహార భద్రత సురక్షి తంగా ఉంటుంది. నకిలీ విత్తనాల వ్యాపారం రైతు జీవితాలతో చేసే చెలగాటం మాత్రమే కాదు, దేశ వ్యవసాయ భవిష్యత్తుపై జరిగే దాడికూడా. ఈమౌన విప త్తును అరికట్టడం ప్రభుత్వాలు, అధికారులు, విత్తనకంపెనీలు, రైతు సంఘాలుసమాజం మొత్తం బాధ్యతగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఒక పంట విజయంలో 20నుంచి25శాతం వరకు ప్రభావం విత్తన నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. కేంద్ర వ్యవసాయశాఖ పార్లమెంట్‌లో వెల్లడించిన సమాచారం ప్రకారం, గత కొన్నేళ్లలో దేశవ్యాప్తంగా వేలాది క్వింటాళ్ల నకిలీ, నాణ్యతలేని విత్తనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో నకిలీ విత్తనాల విక్రయాలపై వందలాది కేసులు నమోదయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2015-2022 మధ్య కాలంలో 21,724 టన్నుల నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాలు స్వాధీనంకాగా, తెలంగాణలో 1.17 లక్షలటన్నులకు పైగా విత్తనాలు పట్టుబడినట్లు కేంద్ర ప్రభుత్వ సమాచారం. ఇది సమస్య తీవ్రతకు నిదర్శనం. జాతీయ నేరగణాంకాల బ్యూరోప్రకారం దేశంలో ప్రతి సంవత్సరం వేలాదిమంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2022లో దేశవ్యాప్తంగా 11వేలకుపైగా రైతులు, వ్యవసాయ రంగానికి చెందిన వ్యక్తులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు నమోదైంది. నకిలీ విత్తనాలకు రాష్ట్రాల సరిహద్దులు లేవు. ఒక రాష్ట్రంలో తయారై, మరోరాష్ట్రంలో ప్యాక్ అయి, ఇంకో రాష్ట్రంలో రైతుచేతికి చేరుతున్నాయి. అందుకే ఇదిఒక్క రాష్ట్ర సమస్య కాదు, జాతీయ వ్యవసాయ భద్రతకు సంబంధించిన సమస్య. తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు తరచూ ఈకేసుల్లో ప్రస్తావనకు వస్తున్నప్పటికీ, దేశవ్యాప్తంగా నకిలీ విత్తనాల మాఫియా వేర్లు విస్తరించాయని దర్యాప్తులు సూచిస్తున్నాయి. నకిలీ విత్తనం పొలంలో పడితే పంట నష్టం, మార్కెట్‌లో అమ్మితే రైతుకు నష్టం, దాన్ని అరికట్టకపోతే దేశానికే నష్టం. అందుకే నకిలీ

# బాలల భవిత బంగారు బాట... సమాజ సంక్షేమం


రామకిష్టయ్య సంగనభట్ల

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, వివిధ దేశాలలో చట్టాలు ఎన్ని చేసినా అవి అమలుకు నోచుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితి ప్రత్యేక విభాగమైనఅంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 2002లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంను ప్రారంభించింది. ప్రపంచంలో అసంఘటిత రంగంలో బాల కార్మికుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఉదాహరణకు ఇళ్లలో పనిచేసే బాలలు. వాస్తవానికి అనేక సందర్భాల్లో బాలకార్మిక వ్యవస్థప్రభుత్వ లెక్కల్లోకి రాదని కూడా జాతీయ బాలల హక్కుల కమిషన్ పేర్కొంటోంది. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగం మంది, ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మానివేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55శాతం షెడ్యూల్డ్ తెగల్లో 63శాతం దాకా ఉందని అంచనా. బడి మానేసిన ప్రతి పిల్లవాడూ అనివార్యంగా బాలకార్మికుడిగానే జీవిస్తున్నాడని వివిధ అధ్యయనాలు తెలియ జేస్తున్నాయి. ఫలితంగా బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు పెరుగుతున్నాయి. 2005 నాటికి జాతీయ బాలల కార్యాచరణలో భాగంగా బాల కార్మిక వ్యవస్థ నిషేధంతో పాటు బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ, ఈ లక్ష్య సాధనలో విఫలమయ్యాం. ప్రపంచ బాలలహక్కుల దినోత్సవం జరుపుకుంటున్నా ప్రయోజనం లేకుండాపోయింది. అందమైన బాల్యాన్ని లేకుండా చేయడం అతి పెద్ద మానవ హక్కుల ఉల్లంఘన. బాలకార్మిక వ్యవస్థను రద్దు చేయాలన్నా లేదా బాల్యవివాహాలను పూర్తిగా నిషే ధించాలన్నా ముందు జరగాల్సింది సార్వత్రిక ప్రాథమిక విద్యను అందుబాటులోకి తేవడం. అందుకే విద్యను ప్రాథ మిక హక్కుగాచేశారు. చట్టంఅమల్లో భాగంగా బడిబయట ఉన్న పిల్లలను, మధ్యలో మానేసిన వారిని తిరిగి బడిలో చేర్పించడం సవాలుగా మారింది. విద్యాహక్కు చట్టం హామీ ఇచ్చినవిధంగా వీరందరికీ వాళ్ల వయసుకు తగినతరగతిలో చేర్పించి విద్యనందించడమూ ఒక సవాలే. మధ్యలో బడి మానేయకుండా చూడటానికి ఎనిమిదో తరగతి వరకూ పిల్లలకు డిటెన్షన్ పద్ధతి ఉండకూడదని, వీరిని సమగ్ర, నిరంతర మూల్యాంకన పద్ధతిద్వారా పరీక్షించాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతిఒక్కరూ అవసరమైన స్థాయిలో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించగలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. బాలలు బాలకార్మికులుగా మారకుండా చేసేందుకు విద్యాహక్కు చట్టంలో అనేక ఇతర నిబంధనలూఉన్నాయి. విద్యా సంవత్సరంలో ఏ సమయంలో వచ్చినా తగిన తరగతిలో చేర్చుకోవాలి. అవసరమైన అదనపు శిక్షణ ఇవ్వాలి. దండన లేనిబోధన అందించాలి. బడిలో ఉండాల్సిన పిల్లలు అందులో చేరకపోవడానికి, మధ్యలో బడి మానేసి బయట ఉండటానికి తల్లిదండ్రుల పేదరికం, సామాజిక వెనక బాటుతనం, పిల్లలకు అనుకూలంగా లేని బోధనాంశాలు, బోధనా ప్రణాళిక తదితర కారణాలున్నాయి. భారత రాజ్యాంగంలోని 24, 39, 45వ అధికరణలు పిల్లలకు శ్రమ దోపిడీ నుంచే కాకుండా ఇతర రక్షణలనూ కల్పిస్తున్నాయి. వయసుకుతగని ఆర్థిక కార్యకలాపాలు, వృత్తుల్లో పని చేయకుండా భారత రాజ్యాంగం పిల్లలకు రక్షణకల్పిస్తోంది. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడానికి భారత ప్రభుత్వం త్రిముఖవ్యూహాన్ని అమలుచేస్తోంది. బాలకార్మిక చట్టాల అమలు, బాలలసమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన, అమలు,

# ప్రభుత్వ బడులను బలోపేతం చేయాల్సిందేనా?

దాడిశెట్టి శ్యామ్ కుమార్

విద్య అనేది దేశ నాగరికత జీవన విధానాలపై ప్రభావాన్ని చూపిస్తూ ఉంటుంది. దేశం శాస్త్ర సాంకేతిక అభివృద్ధి పథంలో ముందుకు పురోగమించాలంటే అక్షర జ్ఞానం కూడా ప్రతిఒక్కరికి అందాల్సి ఉంటుంది. ఈక్రమంలో దేశంలో ప్రతి ఒక్కరికి విద్యను అందించే రీతిలో రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రీ ప్రైమరీ మొదలు ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల విద్యాభివృద్ధికి ఉచిత విద్యాబోధనతో పాటు అనేక సదుపాయాలను కల్పిస్తున్నాయి. ప్రధానంగా ప్రాథమిక స్థాయి నుండి ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యాహక్కు చట్టం అమలుకు ప్రభుత్వాలు ప్రాధా న్యతనిస్తూ దేశంలోని బడిఈడు పిల్లలందరికి నిర్బంధవిద్య ను అమలు పరుస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో విద్యాహక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదనే విమర్శలు కూడా లేకపోలేదు. అయితే విద్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో చేర్చడం జరిగింది. ఈ క్రమంలో అనేక రకాలైనటువంటి విద్యా ప్రయోజనాత్మక విలువలు గణనీ యంగా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు సైతం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత కలిగిన విద్య కోసం ఉత్తమమైన విష య బోధకులను నియమిస్తూ అత్యున్నతమైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ప్రయత్నిస్తుంది. ఆధునిక సాంకేతిక విధానాలను కూడా ప్రభుత్వ పాఠశాలలో వినియోగించుకునే రీతిలో ఇంటర్నెట్ సదుపాయం ఇంటరాక్ట్ ప్లాట్ ప్యానెల్ బోర్డులు డిజిటల్ బోధనతో పాటు సహ పాఠ్య కార్యక్రమాల నిర్వహణ కూడా చేపడుతుంది. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల రూపకల్పనకు కావలసిన బడ్జెట్ సరిపోవడంలేదని భిన్న వాదనలు తరచుగా వినిపిస్తున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం పాఠశాల మౌలిక వసతులకు కొంత బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధిపరిచే దిశగా ప్రయత్నిస్తూనే ఉన్నప్పటికి కారణాలు ఏవైనా క్షేత్రస్థాయిలో ఎందుకో పరిపూర్ణంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు అనుకున్న స్థాయి చేరుకోలేకపోతుందనే సంశయం కలగక మానదు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఇంగ్లీష్ మాధ్యమాలలో విద్యాబోధన, సహ పాఠ్య కార్యక్రమాలు ఆధునిక శాస్త్ర సాంకేతిక భావన అభివృద్ధి పరిచే సైన్స్ ప్రయోగశాలల నిర్వహణతో పాటు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నైపుణ్యాలను పెంపొందించే విధంగా క్రీడలకు కూడా ప్రాధాన్యతనిస్తున్నాయి. అయితే ఇన్ని విధాలుగా ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాల నిర్మాణాత్మక విధానాలకు ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలో అనుకున్న స్థాయిలో విద్యార్థులు నమోదు కాకపోవడం గమనార్హం. దీనికి ప్రధానంగా స్థానికంగా ప్రభుత్వపాఠశాలలపై పూర్తి అవగాహన లేకపోవడమా లేక ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని పూర్తిస్థాయిలో స్థానికులు గుర్తించలేకపోతున్నారా అనిపిస్తుంది. ప్రభుత్వాలు నడిపే ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో చాలా వరకు విశాలమైన



ఆటస్థలాలు అనుకూలమైన నీటివసతి, శానిటేషన్ వ్యవస్థ విద్యార్థులకు అడపాదడపా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం, సరైనవిద్యార్హతలు కలిగిన బోధనా సిబ్బందిని నియమించడంతోపాటు ఉచిత మధ్యాహ్న భోజనం పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు, స్కూల్ యూనిఫార్మ్ ఇలాంటిఎన్నో పథకాలు ప్రభుత్వాలు అమలుచేస్తుండడం ఒక ఎత్తు అయితే ప్రభుత్వ పాఠశాలలో అనుకున్న స్థాయిలో విద్యార్థులు తగినంతగా లేకపోవడం మరో ఎత్తుగా ఉంటుంది. నాణ్యత ప్రమాణాలు పుష్కలంగా ఉన్నటువంటి విద్యావ్యవస్థగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అన్ని వర్గాల వారితో పాటు ఎక్కువగా పేద, బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్న విభిన్నవర్గాల వారికి ఉపయోగకరంగా ఉంటున్నప్పటికీ, విద్యార్థుల సంఖ్య అనుకున్న స్థాయిలో లేకపోవడం ఆర్థికంగా వెనుకబడిన వారు దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నటువంటి కుటుంబాల నుండివస్తున్న విద్యార్థుల సంఖ్యనే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం గోచరిస్తుంది. గత రెండు దశాబ్దాల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గిపోతుండడం ప్రధానంగా ప్రభుత్వాలే కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలు మోడల్ స్కూల్స్, సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవస్థలను ఏర్పాటు చేయడంతో చాలా వరకు ఆయా విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తున్నది. తద్వారా స్థానికంగాఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య తగ్గిపోతుందా అనిపిస్తుంది. ప్రతి విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో కనీస స్థాయిలో నిరంతరం నమోదు శాతం పెరుగుతూ ఉండాలి. అయితే ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో ప్రీప్రైమరీ స్కూళ్లను ప్రారంభించడం ద్వారా కొంతవరకు ప్రభుత్వ పాఠశాలలో క్రమంగా విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు ఆస్కారం ఉంటుందని అనుకుంటున్నారు. ప్రాథమిక స్థాయి నుండే మౌలిక వసతులు మరింత ఉన్నతీకరించబడి తరగతి గదుల సంఖ్యతోపాటు అవసరమైన విషయ బోధకులు ఉన్నట్లయితే ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల వైపు గణనీయంగా ఆకర్షింపబడతారని అంచనా. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయిలో ఐదు తరగతులకు ఎక్కువగా ఒకటి నుండి రెండు తరగతి గదులు ఉండడమే కాకుండా ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారు. ఇలా కాకుండా ప్రాథమిక స్థాయి పటిష్టంగా ఉండాలంటే విషయ బోధకులు సరిపడా ఉండాలనే వాదనలు వినిపిస్తున్నాయి . ప్రాథమిక స్థాయి పటిష్టంగా ఉంటే తద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి అవకాశం ఏర్పడుతుందనే భిన్న అభిప్రాయాలు లేకపోలేదు. ఏది ఏమైనప్పటికీ విద్యా లక్ష్యాలకువిద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు ప్రభుత్వ పాఠశాలలు చాలా ప్రాధాన్యతను ఇస్తూనేఉన్నాయి. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సాంకేతికతను కూడా వినియోగించుకుని విద్యా బోధన పద్ధతులతో బాధ్యతగా విషయ బోధకులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు ప్రీప్రైమరీ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత స్థాయి తరగతులలో విద్యార్థులను అధికంగా నమోదు చేయించడానికి స్థానికంగా ఉన్నటువంటి పాఠశాలవిద్యా కమిటీలతో సహా అన్నివర్గాల ప్రజలు సంయుక్తంగాప్రభుత్వ సహకారంతో బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించేందుకు అవసరమైన అన్ని చర్యలను

**SPECIAL SUPPLEMENT TO**
**THE TIRUPATI DISTRICT GAZETTE**
**PART-I EXTRA ORDINARY**
**PUBLISHED BY AUTHORITY**
**NOTIFICATION BY GOVERNMENT**

**GAZETTE NO. 165/ 2026** **TIRUPATI DISTRICT** **DATED: 09.06.2026**

**Rc.No/G3/e-81653/2026** **Dated- 09-06-2026**

**FORM No. – VI(A)**

**(Under Section 11(1) of the Act, 30 of 2013 read with Sub Rule (1) of Rule 19)**

**PRELIMINARY NOTIFICATION**

Whereas it appears to the District Collector, Tirupati District that lands specified in the schedule below are needed for a public purpose i.e.,for Establishment of Industrial Park for an extent of Acs 160.59 inVanelluru Village of Satyavedu Mandal, notice to that effect is hereby given to all to whom it may concern in accordance and transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (Central Act No. 30 of 2013).

There are no displaced families in this land acquisition.

Now, therefore in exercise of the power conferred under section 12 Act, the District Collector, Tirupati hereby designates the Revenue Divisional Officer, Sullurpeta, their staff and workmen to exercise the powers conferred under the above said section.

Under section 10(A) and rule 4 of the said Act, the District Collector, Tirupati District, Andhra Pradesh State hereby directs that the Social Impact Assessment Study under Section 4 of the Act shall be exempted. Under section 11(4) of the Act, no person shall make any transaction or cause any transaction of land i.e., Sale / purchase etc., or create any encumbrances on such from the date of this notification without the prior approval of the Collector.

Objection to the acquisition, if any, may be filed by the person(s) interested within 60 (sixty) days from the date of publication of this Notification as provided under section – 15 of the Act before the Revenue Divisional Officer, Sullurpeta.

**SCHEDULE**

**DISTRICT - TIRUPATI** **MANDAL- SATYAVEDU** **VILLAGE - VANELLURU**

| S. No | Survey No. | Total Extent in Acs. | Extent Under Land Acquisition in Acs. | Name and address of the Persons Interested | Boundaries | | | | Details of trees and structures, if any |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | North | South | East | West | |
| 1. | 171/2 | 13.20 | 13.20 | 1.Chandraiah, S/o Chinna Swami Naidu<br>2.Bharathi, W/o Lokanadham<br>3.Jayarani, W/o Ravi<br>4.Kala, W/o Lawrence<br>5.Udayarani, W/o Rukmumandan<br>6.T. Munemma, W/o Nagaiah<br>7.M. Govindamma, W/o Venkatesulu<br>8.Rammurthy, S/o Veeraswami<br>9.Kanakavalli, W/o Velayudham<br>10.Daivanayan, S/o Perumal Reddy | 167, 173, 172 | 227, 229, 171 /1, 190, 189 | 172, 176 | 227 | Mango Trees – 721, Coconut Trees- 20, Teak Trees – 400, Cashew Nut Trees-20, Amla Trees- 02,Lemon Tree- 01, Tube Well– 02, |
| 2. | 172/1A | 3.00 | 3.00 | ManelluruChenchu Babu Reddy, S/o M. Vanachandra Reddy. | 167 | 171 | 172 /1B | 167 | Mango Trees – 60, Teak Trees – 100, Cashew Nut Trees-04, |
| 3. | 172/1B | 1.94 | 1.94 | Kasi Vanamma, W/o Ramalinga Reddy | 167 | 171 | 172 /2, 167 | 172 /1A, 171 | Tube Well– 01, Mango Trees – 150, Teak Trees – 70, |
| 4. | 172/2A | 1.42 | 1.42 | K. Ravindra Reddy, S/o K. Venkatarama Reddy | 167 | 171 | 172 /3 | 172 /1B | Mango Trees – 80, |
| 5. | 172/3 | 0.81 | 0.81 | N. Dhananjaya, S/o Dasaradaiah | 167, 176 | 171, 176 | 176 | 172 /2 | Mango Trees – 34, Teak Trees – 40, |
| 6. | 175/2 | 2.52 | 2.52 | P. Suseela, W/o Panneer Selvam | 175/ 13,1 1 | 176 | 175 /3 | 175 /10 | Mango Trees – 130, Teak Trees – 50, |
| 7. | 175/3 | 2.41 | 2.41 | P. Suseela, W/o Panneer Selvam | 175/ 7,11 | 176 | V.N O RAL LAK UPP AM | 175 /2 | Mango Trees – 125, Teak Trees – 79, |
| 8. | 175/4 | 1.61 | 1.61 | Arambakam Saroja, W/o Subbaiah. | 173 | 175 /6 | 175 /5 | 175 /1,8 | |
| 9. | 175/5 | 0.96 | 0.96 | R. Kataiah, S/o Chinna Ellaiah | 173 | 175 /6 | V.N O RAL LAK UPP AM | 175 /4 | |
| 10. | 175/7 | 0.90 | 0.90 | N. Venkata Kumar, S/o Dasaradaiah. | 175/ 6 | 175 /3 | V.N O RAL LAK UPP AM | 175 /11 | Mango Trees – 49, Teak Trees – 11, |
| 11. | 175/8 | 1.27 | 1.27 | M. Mohanaiah, S/o Pedamunaswamy | 175/ 1 | 175 /6 | 175 /4 | 173 | |
| 12. | 175/10 | 0.87 | 0.87 | 1. N. Dhananjaya, S/o Dasaradaiah<br>2. Devaki, W/o Selvam<br>3. Pushpamma, W/o Maraiah | 175/ 9 | 176 | 175 /2 | 173 | Mango Trees – 45, Teak Trees – 10, Eucalyptus Trees- 03, |
| 13. | 175/12 | 0.16 | 0.16 | M. Mohanaiah, S/o Pedamunaswamy | 175/ 6 | 175 /13 | 175 /11 | 173 | Mango Trees – 15, |
| 14. | 176 | 25.27 | 25.27 | 1. D.A. Pannir Selvam, S/o Arumugam<br>2. V Thenraj, S/o V Yesu Rathnam<br>3. Muni Chandra Reddy, S/o Munaswamy Reddy<br>4. P. Vanitha, W/o J. Pushpa Raj<br>5.A.Dasaradaiah, S/o Chinnabba<br>6. T.Krishnamurthy, S/o Govindaiah.<br>7. J. Pushpa Raju, S/o Janardhanam<br>8. V. Ethirajulu, S/o Govinda Reddy<br>9. Vanitha, W/o Palem.<br>10. V. Shanthi, W/o Yesu Ratnam | 175 | 188, 176, 186, 185 | 177 | 173, 172, 171 | Mango Trees – 658, Teak Trees -642, Coconut Tree – 01, Eucalyptus Trees – 07, Jack Fruit Trees – 03, Lemon Trees – 04, Tube Well – 01, RCC Building - 01 |
| 15. | 177/1 | 4.05 | 4.05 | A. Anjula, W/o Anbalagan | V.N O 257 RAL LAK UPP AM | 177 /2 | 179 | 176 | Mango Trees – 203, RCC Building- 01, Bore well – 02, Jack Fruit Trees –04, Coconut Trees– 33, Teak Trees –120, |
| 16. | 177/2 | 4.05 | 4.05 | B. Lalitha, W/o Bhanumurthy. | 177/ 1 | 177 /3 | 179 | 176 | Shed - 01, Mango Trees – 231, Jack Fruit Trees- 05, Tube Well– 01, |
| 17. | 177/3 | 4.05 | 4.05 | M. Ramadevi, W/o Munaswamy | 177/ 2 | 177 /4 | 179 | 176 | Shed- 01, Mango Trees – 239, Jack Fruit Trees –04, Tube Well– 01, |
| 18. | 177/4 | 4.05 | 4.05 | P.Ravi, W/o Krishnaveni | 177/ 3 | 177 /5 | 179 | 176 | Mango Trees – 236 |
| 19. | 177/5 | 4.05 | 4.05 | Revanth Surappaneni, S/o Poorna Chand Surappaneni | 177/ 4 | 177 /6 | 178 | 176 | Coconut Trees– 290, Teak Trees– 04, Mango Trees – 03, KarondaFruit Trees- 166, |
| 20. | 177/6 | 4.05 | 4.05 | Surappaneni Sai Bhargava, S/o Surappaneni Poorna Chand | 177/ 5 | 177 /7 | 178 | 176 | Coconut Trees– 290, House – 01, Borewell – 02 ,Transformer- 01, KarondaFruit Trees- 166, |
| 21. | 177/7 | 4.05 | 4.05 | Surappaneni Umadevi, W/o Surappaneni Poorna Chand. | 177/ 6 | 177 /8 | 178 | 176 | Coconut Trees– 290, Cattle Shed – 01 , KarondaFruit Trees- 166, |
| 22. | 177/8 | 4.05 | 4.05 | K. Aruna, W/o K. Praveen Kumar Reddy | 177/ 7 | 185, 184 | 178 | 176 | |
| 23. | 184/1 | 2.17 | 2.17 | Muppidi Sandeep Reddy, S/o Muppidi Sagar Reddy | 177 | 184 /2 | 177 | 185 | Mango Trees – 45 |
| 24. | 184/2 | 2.28 | 2.28 | 1. Muppidi Sandeep Reddy, S/o Muppidi Sagar Reddy.<br>2. M. Kannamma, W/o M. Venu. | 184/ 1 | 184 /3,9 | 177 | 185 | Mango Trees – 45 |
| 25. | 184/3 | 2.13 | 2.13 | Munjuluru Srinivasulu, S/o M. Krishnaiah | 184/ 2 | 184 /4 | 184 /9 | 185 | Eucalyptus Trees– 10 |
| 26. | 184/4 | 2.25 | 2.25 | Surappaneni Poorna Chand, S/o Surappaneni Raghavendra Rao. | 184/ 3 | 184 /5 | 184 /10 | 185 | Bore Well - 01,Mango Trees – 02, Teak Trees– 04 |
| 27. | 184/5 | 2.81 | 2.81 | H. Hemalatha, W/o Vijayasaradhi. | 184/ 4 | 184 /6,1 2 | 184 /11 | 185 | Eucalyptus Trees– 8430 |
| 28. | 184/6 | 2.58 | 2.58 | H. Hemalatha, W/o Vijayasaradhi. | 184/ 5 | 184 /7A | 184 /12 | 185 | Eucalyptus Trees– 7741 |
| 29. | 184/7A | 1.50 | 1.50 | Kalyani, W/o Ailesh. | 184/ 6 | 184 /7B ,196 | 184 /8 | 185 | Mango Trees – 90, Teak Trees– 42 |
| 30. | 184/8 | 0.92 | 0.92 | Renukamma. | 184/ 12 | 196 | Res erve Fore st | 184 /7A | Mango Trees – 50, Teak Trees– 43 |
| 31. | 185/1 | 3.36 | 3.36 | Jayamma, W/o Peddabba. | 176, 177 | 185 /2 | 184 | 186 | |
| 32. | 185/2 | 3.36 | 3.36 | A. Mangamma, W/o Bonthaiah. | 185/ 1 | 184 /3 | 184 | 186 | Mango Trees – 02 |
| 33. | 185/3 | 3.04 | 3.04 | 1. Ravi, W/o Yesu Ratnam.<br>2. B. Poornima, W/o B. Subbaraju. | 185/ 2 | 185 /4A | 184 | 186 | Mango Trees – 05 |
| 34. | 185/4A | 2.72 | 2.72 | 1.M. Murali, S/o Lokaiah<br>2. M. Poornima, W/o Munisekhar | 185/ 3 | 185 /4B ,5A | 184 | 186 | Mango Trees – 15 |
| 35. | 185-5A | 0.14 | 0.14 | N. Narasamma, W/o Ethirajulu Naidu. | 185/ 4A | 184 /4B | 184 | 186 | |
| 36. | 186/1 | 2.00 | 2.00 | 1. Amajan Basha<br>2. P. Malleswari, W/o P.Raghu | 176 | 186 /2A | 185 | 187 | |
| 37. | 186/2A | 2.09 | 2.09 | 1. Amajan Basha<br>2. K. Chitra, W/o K. Ramesh | 186/ 1 | 186 /2, 3A | 185 | 187 | |

మిగతా 6వ పేజీలో

5వ పేజీ తరువాయి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 3. P. Malleswari, W/o P.Raghu | | | | | | |
| 38. | 186/3A | 0.27 | 0.27 | G. Chengamma, W/o Chenga Reddy. | 186/2A | 186/2B | 185 | 186/2B | | |
| 39. | 187/1A | 0.90 | 0.90 | Pagadala Ganesh, S/o B. Babu. | 176 | 187/2A | 186 | 88 | Mango Trees – 53 | |
| 40. | 187/2A | 1.49 | 1.49 | 1. B. Shekhar, S/o B. Babu. 2. Kanchi Usha, W/o K. Muniraju. | 187/1 | 187/2B | 186 | 88 | Mango Trees – 18 | |
| 41. | 188/1 | 0.81 | 0.81 | B. Tulasamma, W/o Babu. | 176 | 188/2A | 187 | 189 | Mango Trees – 30 | |
| 42. | 188/2A | 1.70 | 1.70 | P. Gopi, S/oGangaiah. | 188/1 | 188/2B | 187 | 189 | Mango Trees – 60, Tube Well- 01 | |
| 43. | 189/1 | 0.78 | 0.78 | 1. B. Tulasamma, W/o Babu 2. Velankanni C/o Bhaskar 3. Annamma, W/o Elumala | 171 | 189/2A | 188 | 190 | Mango Trees – 52 | |
| 44. | 189/2A | 0.60 | 0.60 | 1. B. Tulasamma, W/o Babu 2. Annamma, W/o Elumala | 189/1 | 189/2B | 188 | 190 | Mango Trees – 27 | |
| 45. | 227/1 | 2.97 | 2.97 | A. Sendamarai Kannan, S/o Abbaya Naidu. | 167 | 227/2, 229 | 171 | 169 | Mango Trees – 125 | |
| 46. | 240/1 | 0.60 | 0.60 | Kanthamma, W/o Ramakrishnaiah. | 239 | 240/2 | 240/3 | 166 | Mango Trees - 38 | |
| 47. | 240/2 | 0.99 | 0.99 | B. Minila, W/o B. Nagaiah. | 240/1 | 240/4 | 240/3 | 166 | Mango Trees - 50 | |
| 48. | 240/3 | 0.99 | 0.99 | Sarojamma, W/o Jayaraj. | 239 | 240/4 | 241 | 240/1, 2 | Mango Trees - 53 | |
| 49. | 240/4 | 0.98 | 0.98 | V. Thenraj, S/o V. Yesu Ratnam. | 240/2, 3 | 246 | 241 | 166 | Eucalyptus Trees- 200 | |
| 50. | 241/1 | 1.00 | 1.00 | H. Battemma, W/o Kataiah. | 238 | 241/5 | 241/2 | 240 | Eucalyptus Trees- 1100 | |
| 51. | 241/2 | 1.00 | 1.00 | Ebenezer Babu, S/o Vijay Kumar. | 238 | 241/6 | 241/3 | 241/1 | Eucalyptus Trees- 1200 | |
| 52. | 241/3 | 1.00 | 1.00 | Ravanamma, W/o Veeraswami. | 238 | 241/4 | 242 | 241/2 | | |
| 53. | 241/4 | 0.45 | 0.45 | Kanthamma, W/o Ramakrishnaiah. | 241/3 | 245 | 242 | 241/6 | | |
| 54. | 241/5 | 0.60 | 0.60 | G. Munemma, W/o Govindaswamy. | 241/1 | 246 | 241/6 | 240 | Eucalyptus Trees- 600 | |
| 55. | 241/6 | 0.60 | 0.60 | G. Munemma, W/o Govindaswamy. | 241/2 | 245 | 241/4, 3 | 241/5 | Eucalyptus Trees- 400 | |
| 56. | 242/1 | 0.15 | 0.15 | Ravanamma, W/o Veeraswami. | 237 | 245 | 242/2 | 241 | | |
| 57. | 242/2 | 1.60 | 1.60 | Ebenezer Babu, S/o Vijay Kumar. | 237 | 245 | 242/3 | 242/1 | Mango Trees – 156, Tube Well– 01, Solar Panel System - 01, | |
| 58. | 242/3 | 1.60 | 1.60 | 1. V. Jayamma, W/o Veeraswami 2. A. Ramakrishnaiah | 237 | 245 | 242/4 | 242/2 | Eucalyptus Trees- 2000 | |
| 59. | 242/4 | 1.25 | 1.25 | Eswari, W/o Subramanyam. | 237 | 244 | 243 | 242/3 | | |
| 60. | 243/1 | 0.35 | 0.35 | Ramani, W/o G. Babu. | 236 | 244 | 243/2 | 242 | | |
| 61. | 243/2 | 1.60 | 1.60 | Krishnaveni, W/o Jagannadham. | 236 | 244 | 243/3 | 243/1 | | |
| 62. | 243/3 | 1.60 | 1.60 | Sampurnamma, W/o Kattaiah. | 236 | 244 | 243/4 | 243/2 | | |
| 63. | 243/4 | 0.70 | 0.70 | G. Kattaiah, S/o Moogaiah. | 236 | 244 | 175 | 243/3 | | |
| 64. | 247/1 | 0.98 | 0.98 | B. Veeraraghavulu, S/o B. Radaiah Naidu. | 246 | 247/1 | 247/3 | 167 | Mango Trees – 58, Jack Fruit Trees – 03, Coconut Trees– 10, Tube Well – 01, RCC Building – 01, Guava Trees– 07, ACC Shed – 01 | |
| 65. | 247/2 | 0.96 | 0.96 | Apuroopa, W/o Subrahmanyam. | 247/1 | 172 | 247/3 | 167 | | |
| 66. | 247/3 | 0.69 | 0.69 | J. Nagarani, W/o Kataiah. | 246 | 172 | 248 | 247/1,2 | Mango Trees – 23 | |
| 67. | 248/1 | 0.30 | 0.30 | J. Nagarani, W/o Kataiah. | 245 | 172 | 248/2 | 247 | Mango Trees – 20 | |
| 68. | 248/2 | 0.98 | 0.98 | 1. ManelluruChenchu Babu ReddyS/o M. Vanachandra Reddy 2. Smt. R. Angamma | 245 | 172 | 248/3 | 248/1 | | |
| 69. | 248/3 | 0.98 | 0.98 | SelviW/o Amasaiah | 245 | 172 | 248/4 | 248/2 | Mango Trees – 30 | |
| 70. | 248/4 | 0.98 | 0.98 | V. SanthiW/o Yesurathnam | 245 | 172 | 248/5,6 | 248/3 | Mango Trees – 80, Teak Trees- 40, Coconut Trees– 02 | |
| 71. | 248/5 | 0.80 | 0.80 | DevakiW/o Selvam | 245 | 248/6 | 249 | 248/4 | | |
| 72. | 248/6 | 0.98 | 0.98 | Sakali Siddamma W/o Marimuthu | 248/5 | 172 | 249 | 248/4 | | |
| 73. | 249/1 | 0.18 | 0.18 | DevakiW/o Selvam | 244 | 249/2 | 249/4,5,6 | 248 | | |
| 74. | 249/3 | 0.17 | 0.17 | M. Mohanaiah S/o Pedda Munaswamy | 244 | 175 | 175 | 249/4 | Mango Trees – 31, Teak Trees- 40 | |
| 75. | 249/5 | 0.98 | 0.98 | K. Anandamma W/oSubrahmanyam | 249/4 | 249/6 | 175 | 249/1 | | |
| 76. | 249/7 | 0.98 | 0.98 | RamaniW/o G. Babu | 249/2 | 249/8 | 176 | 248 | | |
| 77. | 249/8 | 0.98 | 0.98 | B. NeelammaW/o Anand | 249/7 | 249/9 | 176 | 248 | | |
| 78. | 249/9 | 0.98 | 0.98 | N. Venkata Kumar S/o Dasaradhaiah. | 249/8 | 172 | 176 | 248, 172 | Mango Trees – 60, Teak Trees– 27 | |
| | Total | 160.59 | 160.59 | | | | | | | |

Dr. VENKATESWAR SALIJAMALA, I.A.S
COLLECTOR & DISTRICT MAGISTRATE
TIRUPATI

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాజస్థాన్ మంత్రి

**శ్రీకాళహస్తి,జూన్ 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. గురువారం రాజస్టాన్‌కు చెందిన వాటర్ రిసోర్స్‌స్ శాఖ మంత్రి సురేష్ సింగ్ రావత్ కుటుంబసభ్యులతో ఆలయానికి వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద వేద పండితులతో ఆలయ ఇఓ బికె వెంకటేశులు ,ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు ఎపిఆర్ఓ రవిలు స్వాగతం పలికారు. ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వారికి రాహుకేతుదోష నివారణ పూజలు ప్రత్యేక వేదపండితులతో ఏర్పాటు చేసారు. ఉత్తర భారత దేశంలో ఇ లాంటి ఆలయం లేదని ఈ ఆలయంలో శిల్ప, నిర్వహణ చక్కగా ఉందని మంత్రి ప్రసంశించారు.ఆలయ చరిత్ర గురించి మంత్రికి ఆలయ ఇఓ బికె వెంకటేశులు వివరించారు. స్వామిఅ మ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.స్వామి అమ్మవార్ల చిత్రపటాలను,తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లును ఆలయ ఇన్సెపెక్టర్ హరియాదవ్, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డిలు పర్యవేక్షించారు.

## స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,జూన్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. 419 స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనుంది. 110 మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్, ఫార్మసిస్టుల పోస్టులకు కూడా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులను ఒప్పంద విధానంలో భర్తీ చేయనున్నట్లు విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది.జూన్ 13వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని అర్హులైన అభ్యర్థులకు సూచించింది. జూన్ 30వ తేదీ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని ప్రకటించింది.




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

## ఎక్సైజ్, మైనింగ్ రంగాల్లో పారదర్శకతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కొల్లు రవీంద్ర

**మదనపల్లె, జూన్ 11 ప్రభాతవార్త :** ఎక్సైజ్ మైనింగ్ రంగాల్లో పారదర్శకత సంస్కరణలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గనుల, భూగర్భ,ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెకు వచ్చిన సందర్భంగా కలెక్టరేట్‌లో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లాల ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేవం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు సంబందించిన ఎక్సైజ్ అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు. ఈ శాఖలో గతంలో నెలకొన్న పరిస్తితులను సరిదిద్దుతూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడంతో ప్రసుత్తం 60నుండి 70శాతం వరకు డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని వాటిని వందశాతానికి పెంచే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు, బెల్టుషాపులు, గంజాయి రవాణా వంటి అంశాలపై కఠినచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వారిపై అవసరమైన పీడి యాక్టు పెట్టి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మద్యం ఎంఆర్‌పి ధరలు ఉల్లంఘనలు, విక్రయ సమయాలు అమలు తదితర అంశాలపై పర్యవేక్షణను కొనసాగించాలన్నారు. విధి నిర్వహణలో ఎక్సైజ్‌శాఖ ఉద్యోగి మరణిస్తే రూ.5లక్షలు, ప్రభుత్వ తరపున మరో రూ.5లక్షలు మొత్తం రూ.10లక్షలు ఆర్థికసాయం అందజేశామని తెలిపారు. ఆయన భార్యకు ఉద్యోగం కల్పిస్తామన్నారు. మదనపల్లె వైట్ ఇస్కాన్ వైట్, కలర్ గ్రానైట్ వంటి ఖనిజాలకు డిమాండ్ ఉందన్నారు. ఖనిజ తవ్వకాలలో భద్రతా ప్రమాణాలు, నిబంధనలు అమలను పరిశీలించేందుకు క్వారీలను సందర్శిస్తున్నామని తెలిపారు. ఎక్కడైన అవకతవకలు జరిగిఏ విజిలెన్స్ తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఖనిజ సంపదను సమర్థవంతంగా వినియోగించి వాల్యూ అడిషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఖనిజ వనరులను సద్వినియోగంచేసుకుంటూ ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం ముంఉదకు సాగుతోందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, ఎక్సైజ్‌శాఖ అధికారులు, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, ఇతర అదికారులు పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో అన్నీ అక్రమాలే!



### - నేడు రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నిరసన ర్యాలీలు :మాజీ సీఎం వైఎస్ జగన్

**విజయవాడ,జూన్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో ఎన్నో అక్రమాలు జరిగాయని, చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్ళలో అనేక అవకతవకలకు పాల్పడగిందని వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు.చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనపై నిరసనగా రేపు రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ స్థాయిలో వైసిపి ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. డీఎస్సీ అవకతవకల అంశంపై గురువారం తాడేపల్లిలోని పార్టీ కేం ద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ . పేపర్ లీకుల్లో చంద్రబాబుదే రికార్డు అని చెప్పారు. డీఎస్సీ పరీక్షల పేరుతో చంద్రబాబు, మంత్రి లోకేష్ కలిసి అక్రమాలకు పాల్పడ్డారనీ, తప్పులను ఎత్తిచూపుతుంటే చంద్రబాబుకు నరాలు తెగిపోయేంత బీపీ వస్తోందని ఎద్దేవా చేశారు. ఇది జెన్‌జీ కాలం.. దేన్నీ చంద్రబాబు ఆపలేరనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనపై నిరసనగా రేపు రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ స్థాయిలో వైసిపి అధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. డీఎస్సీ విషయంలో ఇవాళ వెలుగులోకి వస్తున్న విషయాలన్నీ చూస్తుంటే ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయన్నారు. లక్షల మంది అభ్యర్థుల నమ్మకాన్ని చంద్రబాబు ప్రభుత్వం వమ్ము చేసిందని మండిపడ్డారు. డీఎస్సీ అంటే లక్షల మంది యువత ఆశ. వారి భవిష్యత్తు అని, అలాంటి ఉద్యోగ నియామక ప్రక్రియలో కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడటం అత్యంత దారుణమన్నారు. 16వేల పోస్టులకే ఇన్ని స్కామ్‌లు, లీకులు కనిపిస్తున్నాయన్నారు. మెగా డీఎస్సీ అనడానికి అర్హత లేదు.. అని చెప్పారు. తమ ప్రభుత్వంలో ఒకే సమయంలో ఒకే నోటిఫికేషన్ ఇచ్చామని జగన్ చెప్పారు. 1లక్షా 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేశామన్నారు. 2019 మే 30న సిఎంగా ప్రమాణం చేసిన 50 రోజుల్లోనే ఇచ్చామని తెలిపారు. 19 లక్షల మంది పరీక్షలు రాస్తే ఒక్క తప్పు కూడా జరగలేదు అని అన్నారు. నాలుగు నెలల్లోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ భర్తీ పూర్తి చేశామన్నారు. ఇప్పుడు మాత్రం డీఎస్సీ పేరుతో అభ్యర్థులకు ఆవేదన మిగిల్చారు అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనంతా దగా, మోసం, అబద్ధాలు, స్కాములతోనే సాగుతోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను ‘మెగా డీఎస్సీ’ అనడానికి వీలు లేదన్నారు. ప్రస్తుత డీఎస్సీలో జరిగిన అవకతవకలు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయని జగన్ పేర్కొన్నారు. కేవలం 16 వేల పోస్టుల భర్తీకే ఎన్నో అక్రమాలు, లీకులు, స్కాములు కనిపిస్తున్నాయని ఆరోపించారు. డీఎస్సీ ప్రశ్నాపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ బాధ్యతలను నిబంధనలకు విరుద్ధంగా పూర్తిగా ఎస్‌సిఇఆర్‌టీఅప్పగించారని మండిపడ్డారు. అత్యంత రహస్యంగా జరగాల్సిన ప్రశ్నాపత్రాల తయారీ, వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే కీలకమైన పనులను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో చేయించారని దుయ్యబట్టారు. రేపు ఏదైనా తప్పు బయటపడితే ఆ నెపాన్ని సులువుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై నెట్టేయవచ్చనే కుట్రతోనే ఇలా చేశారని విమర్శించారు.

## మీ అసహనం.. అతి స్పందన ఏంటి?

### బిజెపి నేతలపై వైఎస్ షర్మిల ఆగ్రహం

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు రాజ్యసభ సీటుఇస్తున్నట్లు ప్రచారం జరిగింది. కర్ణాటక స్థానం నుంచి ఆమెను రాజ్యసభకు కాంగ్రెస్ అధిష్టానం పంపుతున్నట్లు వార్తలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి.చివరి క్షణంలో అది జరుగలేదు, అసలు ఆమెకు రాజ్యసభ ఇస్తున్నట్లు అధికారికంగా ప్రకటించకుండానే ప్రచారం జరిగిపోయిందంటూ షర్మిలకు రాజ్యసభ ఇవ్వకపోవడంపై బీజేపీ నేతలు విమర్శలు కురిపించారు. మీనాక్షి నటరాజన్ నామినేటర్ తిరస్కరణ బీజేపి కక్ష సాధింపు చర్య అంటూ వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలపై బీజేపి ఈ రకంగా స్పందించింది కాంగ్రెస్ అధిష్టానం షర్మిలకు రాజ్య సీటు ఇవ్వకపోవడంతోనే ఆ అసహనంలో షర్మిల వాస్తవాలను పూర్తి విస్మరించినట్టున్నారంటూ బీజేపి నేతలు అవహేళన చేసారు. దీనికి కౌంటర్‌గా వైఎస్ షర్మిల ‘ఎక్స్’ వేదికగా బీజేపీ నేతలపై మరోసారి మండిపడ్డారు. రాజ్యసభ సీటు మాట ఇచ్చిన వాళ్లకు, మాట తీసుకున్న వాళ్లకు మాత్రమే సంబంధించిన విషయం. మధ్యలో మీ అసహనం ఏంటి ? ఈ అతి స్పందన ఎందుకు? 12 ఏళ్ల వైఫల్యాలను ప్రజల ముందు పెడితే, సమాదానం చెప్పే దమ్ములేక, అర్థం పర్థం లేని అంశాలను మాట్లాడే మీ సంస్కారం ఏపాటితో అర్థమైంది. అంటూ ఆమె పేర్కొన్నారు. ప్రజా ఉద్యమ గొంతుకగా ఎవరిని ఆరాటమో ఎవరిది అసహనమో రాష్ట్ర ప్రజలకు అంతా తెలుసు. రాష్ట్ర అభివృద్ధికి అంకితభావం మాది. సహానాన్ని కోల్పోయి పిచ్చిప్రేలాపనలు మీవి. నిజంగా బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే పుండుమీద కారం చల్లే చేష్టలు బంద్‌పెట్టి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన లేవనెత్తిన 12 వైఫల్యాల మీద సమాధానం చెప్పాలి. మీద మెరుగులు చూపించడం ఆపి లోపల పురుగుల సంగతి తేల్చాలి అని వైఎస్ షర్మిల సవాల్ విసిరారు.

## కొండవీటివాగు, పాలవాగులలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన ఎడిసి చైర్‌పర్సన్

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిలో కొండవీటివాగు, పాలవాగు అభివృద్ధి పనులకు ఎక్కడా అవాంతరాలు లేకుండా చర్యలు చేపట్టాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి వారు అధికారులను ఆదేశించారు. వర్షాల దృష్ట్యా గురువారం రాజధాని అమరావతిలోని కొండవీటివాగు, పాలవాగులలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గత తనిఖీలలో సూచించిన విధంగా వరద నియంత్రణ పనులకు సబంధిత ప్రదేశాలలో సమీక్షించారు. రాయపూడి నుంచి వెంకటపాలెం వరకు పాలవాగులో నీటి పారుదలకు గల అడ్డంకుల తొలగింపులను పరిశీలించారు.

## ఆ హోర్డింగ్‌తో సిఎంఆర్‌కు ఎలాంటి సంబంధం లేదు

**విశాఖపట్నం, ప్రభాతవార్త:** సోషల్ మీడియా వేదికలలో ఒక తప్పుడు, దురుద్దేశపూర్వకమైన పోస్ట్ లేదా స్క్రీన్‌షాట్ విస్తృతంగా ప్రచారంలో ఉన్నట్లు ప్రజల దృష్టికి తీసుకువస్తున్నామని ఆ చిత్రంలో ఒక హోర్డింగ్ కనిపిస్తుండగా, దాని కింద “హిందూ యువతి/మహిళతో కలిసి వచ్చే ముస్లిం పురుషుడికి 10 నుండి 50 వరకు తగ్గింపు లభిస్తుంది” అనే వాక్యం ఉందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, భారతదేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలకు మేము తెలియజేయునది ఏమనగా, ఆ చిత్రంలో చూపిన విధంగా సిఎంఆర్ గ్రూప్ ఎప్పుడూ ఎటువంటి హోర్డింగ్‌ను ఏర్పాటు చేయలేదు లేదా అటువంటి ప్రకటనను విడుదల చేయలేదని గత 4 దశాబ్దాలకు పైగా అత్యంత ప్రతిష్టాత్మకంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న మా సంస్థ, సమాజంలో మతపరమైన విభేదాలకు లేదా అశాంతికి దారితీసే ఇటువంటి ప్రకటనలను ఎప్పుడూ చేయలేదు, భవిష్యత్తులో కూడా చేయదు అని కాబట్టి, సిఎంఆర్ గ్రూప్ తరపున మేము ఈ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఇందుకు కారకులైన వారి మీద తగు క్రిమినల్ చర్యలు తీసుకోవలసిందిగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లోనూ, వివిధ జిల్లాల పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయడం కూడా జరిగిందనికావున, ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమేమిటంటే సోషల్ మీడియా వేదికలలో ఎవరికైనా ఇటువంటి తప్పుడు పోస్ట్‌లు కనిపిస్తే లేదా వస్తే, దయచేసి వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని లేదా ప్రచారం చేయవద్దని ప్రజలను కోరుతూ... ఈ హెచ్చరికను గమనించిన తర్వాత కూడా వాటిని ప్రచారం చేస్తే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని తెలియజేస్తున్నామన్నారు.

## రాష్ట్రంలో కాక్రోచ్ రాజకీయం..

### మేము కూడా అంటూ మాజీ సిఎం జగన్ ప్రకటన

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా కాక్రోచ్ పార్టీ సంచలనం సృష్టించింది.. కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఈ పార్టీ చేసిన రచ్చ అంతా ఇంత కాదు. ఆఖరికి కాక్రెచ్ పార్టీ అఫీషియల్ ట్విట్టర్ సైతం బ్యాన్ వరకూ వెళ్లింది. అయినా సరే వేరే నేమ్‌తో మళ్లీ తన పోస్టులను కాక్రోచ్ పార్టీ కొనసాగించింది. ఇదిలా ఉంటే కాక్రోచ్ రాజకీయం ఏపీని కూడా తాకింది. కాక్రోచ్ పార్టీపై స్పందించాలి.

# తిరుమల సమాచారం

## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### - శ్రీవారి సేవలో గవర్నర్ అబ్దుల్ నజీర్



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దర్శించుకున్నారు. ఉదయం ఆయన ఆలయం వద్దకు చేరుకోగానే టిటిడి ఇఒ రవిచంద్ర, అదనపు ఇఒ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ మురళీకృష్ణ అర్చక బృందం సంప్రదాయ ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ, అదనపు ఇఒ స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, విఎస్ఒ సురేంద్ర, గిరిధర్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులుండాలి: మంత్రి శ్రీనివాస్



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి, కూటమి ప్రభుత్వానికి ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, కూటమి ప్రభుత్వానికి రెండేళ్లుగా మద్దతుగా నిలిచిన రాష్ట్ర ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్. కూటమి పాలన విజయవంతంగా రెండేళ్ల పూర్తి చేసుకున్న నేపథ్యంలో అలిపిరి మెట్లమార్గం ద్వారా తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతి అలిపిరి నుండి కాలినడకన తిరుమలకు బయలు దేరి వెళ్ళారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సును, రాష్ట్రాభివృద్ధిని కాంక్షి స్తూ కాలినడక యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లలో శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు ఎంతో మంచి జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా ఆయనకు మరింత శక్తి నివ్వాలని శ్రీవారిని వేడుకున్నారు. భవిష్యత్తులోనూ రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళతామని మంత్రి

## జూన్ 26నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణపచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు జూన్ 26వతేదీ శుక్రవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 28వతేదీ ఆదివారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## శ్రీవారి వైద్యసేవ నిపుణులకు చక్కటి వసతి

### - టిటిడి జెఇఒ డాక్టర్ శరత్



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని అన్ని ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలందించేందుకు వస్తున్న శ్రీవారివైద్యసేవ నిపుణులకు చక్కటి వసతి కల్పించాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ అధికారులకు ఆదేశాలిచ్చారు. శ్రీవారి వైద్య సేవ నిపుణుల కోసం కేటాయించిన అతిథి గృహాల్లో మౌళిక సదుపాయాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గురువారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలిసి వసతి కేంద్రాలను జెఈఒ పరిశీలించారు. ఈ నెల 17వ తేదీ తొలి విడత వైద్య నిపుణులు రానున్న నేపథ్యంలో వశిష్ఠ అతిథి గృహం, ఆయుర్వేద కళాశాల అతిథి గృహం, స్విమ్స్ అతిథి గృహాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా భక్తులకు సేవలందించే విధంగా వసతి గృహాల్లో పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర మౌలిక వసతులను సమృద్ధిగా కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్ఇలు మనోహరం, వేంకటేశ్వర్లు, ముఖ్య వైద్యాధికారి డాక్టర్ కుసుమ కుమారి, ఎస్వీ గోశాల డైరెక్టర్ డాక్టర్ ఏవీఎన్ శివకుమార్, బర్డ్ సూపరింటెండెంట్ వెంకట రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, టిటిడి,స్విమ్స్ అధికారులు పాల్గొన్నారు.

# పేదల పాలిట సిఎంఆర్ఎఫ్ సంజీవిని: మంత్రి నారాయణ

### - సిటీ నియోజకవర్గంలో రెండేళ్లలో 4 కోట్ల భారీ సాయం



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త -** వైద్యం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ అనేది పేదల పాలిట సంజీవినిగా పనిచేస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 49 మంది లబ్ధిదారులకు 32,17,600 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి నారాయణ చేతులమీదుగా క్యాంపు కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. గత రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో 433 మందికి 4,04,98,692 విలువైన చెక్కులను అందజేసి ఆదుకున్నామని మంత్రి వెల్లడించారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా తాము ప్రారంభించిన నారాయణ నేత్రజ్యోతి, దంత సురక్ష ద్వారా కేవలం 4 నెలల్లోనే 10 వేల మందికి వైద్య పరీక్షలు చేసి, ఐదు వేల మందికి ఉచితంగా కంటి అద్దాలు, మరో ఐదు వేల మందికి దంత పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను డిసెంబర్ కల్లా వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఎపి గళాన్ని బలంగా వినిపిస్తాం

### బిసి యువతకు పెద్దపీట వేయడం చారిత్రాత్మకం: చింతకాయల విజయ్



**అనకాపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్‌డియే కూటమి తరఫున నామినేషన్లు వేసిన నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించి వారికి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. టిడిపి నుంచి సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్, అలాగే జనసేన నుంచి లింగమనేని రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చింతకాయల విజయ్ మీడియాతో మాట్లాడుతూ, తమపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ సిద్ధాంతాలను కొనసాగిస్తూ, బిసి యువతకు, పార్టీ కోసం కష్టపడిన వారికి మెరిట్ ప్రాతిపదికన అత్యున్నత చట్టసభల్లో స్థానాలు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆయన కొనియాడారు. పార్టీ ఆదేశాల మేరకు ఢిల్లీలోని పెద్దల సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గళాన్ని బలంగా వినిపిస్తామని, రాష్ట్రానికి అవసరమైన మద్దతు కూడగట్టేలా పని చేస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన విజయ్.

# ఎఫ్‌సివి పొగాకు కొనుగోళ్లలో గణనీయమైన పురోగతి : మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,జూన్ 11,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్‌సివి పొగాకు వేలం ప్రక్రియ గత 10రోజులుగా మెరుగుదల సంకేతాలను చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కొనుగోలుదారుల భాగస్వామ్యం పెరగడం, మార్కెట్‌లో లిక్విడిటీ మెరుగుపడడం, వేలం కేంద్రాల్లో తిరస్కరణలు గణనీయంగా తగ్గడం సానుకూల పరిణామాలని ఆయన పేర్కొన్నారు. పొగాకు కొనుగోళ్ళ పరిస్థితిపై గురువారం సహచర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, అలాగే పొగాకు పండించే జిల్లాల ప్రజాప్రతినిధులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జూన్ 11 నాటికి టుబాకో బోర్డు ఆధ్వర్యంలోని వేలం వేదికల ద్వారా మొత్తం15.65మిలియన్ కిలోగ్రాముల ఎఫ్‌సివి పొగాకు మార్కెటింగ్ జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని 16వేలం కేంద్రాలకు ప్రస్తుతం రోజుకు సుమారు 8000బేళ్ళ పొగాకు వస్తుండటంతో మార్కెటింగ్ ప్రక్రియ సజావుగా సాగడమే కాకుండా కొనుగోలుదారులు పాల్గొనడం కూడా మెరుగుపడిందన్నారు. ఇటీవల కాలంలో అత్యంత ముఖ్యమైన పరిణామం తిరస్కరణలు "నోబిడ్" స్థాయిలు గణనీయంగా తగ్గడమేనని మంత్రి తెలిపారు. గతంలో 30 నుంచి 37శాతం మధ్య ఉన్న తిరస్కరణల శాతం ప్రస్తుతం సుమారు 20శాతానికి తగ్గిందని చెప్పారు. ఇది మార్కెట్‌లో పొగాకుకు మెరుగైన ఆదరణ లభిస్తుందనే విషయాన్ని సూచిస్తుందని, అలాగే వ్యాపార అవసరాలకు అనుగుణంగా పొగాకు సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న మార్కెట్ పరిస్థితులపై సమగ్ర అవగాహన కోసం టుబాకో బోర్డు అన్ని వర్గాల భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు జరుపుతుందన్నారు. ఈ నేపథ్యంలో జూన్ 8న వ్యాపార వర్గాలు, ఎగుమతిదారులు , కొనుగోలు దారులు, రైతు ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకొని మార్కెట్‌లో లిక్విడిటీ పెంచేందుకు ఆచరణాత్మక వ్యూహాలపై చర్చించామని తెలిపారు. పొగాకు రైతుల ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, టుబాకో బోర్డు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. రైతులు, వ్యాపార వర్గాలు, కొనుగోలుదారుల సహకారం కొనసాగడంతో పాటు టుబాకో బోర్డు చేపడుతున్న చర్యల ఫలితంగా రానున్న వారాల్లో మార్కెట్‌లో లిక్విడిటి మరింత మెరుగుపడి కొనుగోలు, మార్కెటింగ్ కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర పునర్నిర్మాణానికి రెండేళ్లలోనే బలమైన పునాది: మంత్రి అనగాని

**తిరుపతి,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలు, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు తీరు, రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు శుక్రవారం తిరుపతిలో విజయోత్సవ సభను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతి జిల్లా దామినేడు సమీపంలో జరగనున్న రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర విభజన అనంతరం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్, గత ప్రభుత్వ పాలనలో అనేక రంగాల్లో వెనుకబడిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు ప్రమాణ స్వీకారం అనంతరం చేసిన కీలక నిర్ణయాలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఎటువంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహించిన ఈ నియామక ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించడంలో ప్రభుత్వం విజయవంతమైందని, దేశవ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్‌కు రావడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, భూముల హక్కులను రక్షించే చర్యలు, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని వివరించారు రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ స్థిరమైన అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "కంట్రీ ఫస్ట్" సిద్ధాంతంతో పనిచేస్తుండగా, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ "స్టేట్ ఫస్ట్" లక్ష్యంతో ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు.

రాష్ట్ర పునర్వైభవం, తెలుగు జాతి గౌరవ ప్రతిష్టతను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ రెండేళ్ల విజయాలను ప్రజలతో పంచుకునేందుకు నిర్వహిస్తున్న విజయోత్సవ సభను

# భూ వివాదంలో వ్యక్తి దారుణ హత్య

### పదునైన ఆయుధాలతో నరికి చంపిన దుండగులు

### కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**పుల్లల చెరువు, జూన్ 11 ప్రభాతవార్త :** పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామ సమీపంలో భూ వివాదం ఓ వ్యక్తి ప్రాణాన్ని బలిగొంది. భూముల కొనుగోలు, అమ్మకాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన విభేదాల నేపథ్యంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని ప్రత్యర్థులు అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటనతో శతకోడు గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడగా, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఒడ్డేశ్వరం గ్రామంలోని రాధారంగనగర్‌లో ఉన్న ఎంసీఏఆర్‌కేప అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న మొలబంటి రవికుమార్ అలియాస్ బుల్లెబ్బాయి (52) రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ ఉండేవాడు. భూముల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాల్లో శతకోడు గ్రామానికి చెందిన కొందరితో ఆయనకు పరిచయాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో భూముల లావాదేవీలు, ఆర్థిక విషయాలపై తలెత్తిన విభేదాల నేపథ్యంలో బుధవారం రవికుమార్‌ను శతకోడు గ్రామానికి పిలిపించినట్లు సమాచారం. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య వ్యవసాయ భూముల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అక్కడకు వెళ్లిన రవికుమార్‌పై దుండగులు పదునైన ఆయుధాలతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గురువారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో మృతుడి అన్న మొలబంటి ఉమామహేశ్వరరావు (63), దుగ్గిరాల మండలం పెద్దకొండూరు గ్రామానికి చెందిన వ్యక్తి, పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన తమ్ముడు రవికుమార్‌ను శతకోడు గ్రామానికి చెందిన వరికూటి చినపోలిరెడ్డి మరియు అతని సహచరులు భూముల కొనుగోలు, అమ్మకాల, లావాదేవీల విషయంలో పిలిపించి హత్య చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా రవికుమార్ మృతదేహం రక్తపు మడుగులో పడి ఉండటం చూసి కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహంపై మెడ కుడివైపు, తల వెనుక భాగంలో తీవ్ర గాయాలు ఉండటంతో దుండగులు అత్యంత క్రూరంగా దాడి చేసినట్లు తెలుస్తోంది. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు ఎస్ఐ సాంబశివరావు కేసు నమోదు చేశారు. యర్రగొండపాలెం సీఐ కె అజయ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో విచారణ జరుపుతున్నారు. భూముల లావాదేవీలు, ఆర్థిక వ్యవ హారాలు, వ్యక్తిగత విభేదాలు వంటి అంశాలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు :కలెక్టర్ లక్ష్మీశా



విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :** ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఉదయం విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలికవసతులు, విద్యాబోధన, సాధించిన ఫలితాలు, నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత అభ్యాసానికి ప్రాధాన్యత తదితర అంశాలను తల్లిదండ్రులకు తెలియచేసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా ప్రోత్సహించేందుకు ఎక్స్‌పోలు నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది పదవ తరగతి ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివిన 31 మంది విద్యార్థినీవిద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించారని గుర్తుచేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఇందుకు గత ఏడాది ఫలితాలే ఉదాహరణగా పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, బ్యాగులను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో డిఈఓ ఎల్.చంద్రకళ, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆర్.రమేష్‌బాబు, డిప్యూటి డిఈఓలు డి.సాంబశివరావు, జి.గుర్నాధం, ఏ.శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

**అకస్మాత్తు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి :** జిల్లాలో అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా సూచించారు. విజయవాడ నగరపాలకసంస్థ, ఇతర మున్సిపాలిటీలు, పంచాయతీలు డ్రైనేజిలు శుభ్రం చేయించి వర్షపునీరు నిలువ కుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపకశాఖ, విద్యుత్, ఆర్‌అండ్‌బి తదితరశాఖల అధికారులు, సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సిద్దంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులకు తెలియచేయాలని లేదా కలెక్టర్ కార్యాలయంలోని సెల్ 9154970454 కు ఫోన్‌చేయాలని సూచించారు. వర్షాలకు ప్రాణ, ఆస్థినష్టం నివారించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

## విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు నేర్పించాలి : మంత్రి డోలా

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :** విద్యార్థినీవిద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు, సామాజిక విలువలు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయులు అన్నారు. విజయవాడ విఆర్.సిద్దార్ధ కళాశాలలో గురువారం అంబేద్కర్ గురుకులాల డిసీవోలు, ప్రిన్సిపాళ్ళు, డీడీలకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ పేదలు విద్యద్వారా సాధికారత సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదవిద్యార్థుల సంక్షేమానికి ఇతోదికంగా నిధులు మంజూరు చేసు న్నారన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యాబోధన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. వందరోజుల యాక్షన్‌ప్లాన్, ముస్తాబు కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో ఖచ్చితంగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఐఐటి, నీట్‌లో ఎక్కువ మంది విద్యార్థులు ర్యాంకులు సాధించేలా కృషిచేయాలని ఉపాధ్యాయులను కోరారు. గురుకులాలు, సంక్షేమహాస్టళ్ళ నిర్వహణ పట్ల తల్లిదండ్రులు వందశాతం సంతృప్తి చెందేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని మంత్రి డోలా సూచించారు.

## నౌకపై దాడి ఘటన.. మృతుల్లో విశాఖ వాసి

**విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త:** ఒమన్ తీరంలో భారతీయులున్న నౌకపై అమెరికా దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో చనిపోయిన ముగ్గురు భారతీయుల్లో విశాఖ వాసి కూడా ఉన్నట్లు దిల్లీలోని ఆంధ్రా భవన్ అధికారులు ధ్రువీకరించారు. మృతుడిని 44 ఏళ్ల మెరైన్ ఇంజినీర్ సురేశ్ పట్నాలగా గుర్తించారు. జూన్ 24న ఆయన వివాహ 15వ వార్షికోత్సవం ఉందని.. అంతలోనే ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. సురేశ్‌కు భార్య, ఇద్దరు కుమారులున్నారు.

## దుర్గమ్మవారి ఆలయంలో పారదర్శక డిజిటల్ సేవలు



ఆలయ ప్రాంగణంలో కియోస్క్ పరిశీలిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, జూన్ 11, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో పారదర్శకంగా డిజిటల్ సేవలు, అత్యుత్తమ మర్యాదలతో కూడిన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా దేవస్థాన యంత్రాంగం పనిచేస్తుందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దేవస్థానంలో ఒకే అధికారిక క్యూఆర్ కోడ్ వుంచాలని పాత బోర్డులన్నింటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే దేవస్థానంలోని ప్రసాదం, ఇతర స్టాల్స్‌పై మైక్ ప్రచారం ద్వారా భక్తులకు తెలపాలన్నారు. దేవస్థానంలోని బస్సుల్లో నిరంతరం దుర్గమ్మవారి నామస్మరణ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలు నేడు కూడా పడే అవకాశం

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలు గురువారం ఆంధ్రప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించాయని, రాబోయే 23 రోజుల్లో అల్లూరి, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. నేటి సాయంత్రం 5 గంటల నాటికి గుంటూరు జిల్లా వంగిపురంలో 27.5మిమీ, చిత్తూరు జిల్లా గంగవరంలో 23.5, పలమనేరులో 23.2, మార్కాపురం జిల్లా గొట్లగట్టులో 15.7 మిమీ వర్షపాతం రికార్డైందన్నారు. గడిచిన 24 గంటల్లో (10.06.2026 ఉదయం 8.30 గంటల నుండి 11.06.2026 ఉదయం 8.30 గంటల వరకు) రాష్ట్ర సగటు వర్షపాతం 8.8మిమీ నమోదైందని ప్రఖర్ జైన్ తెలిపారు. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 57.1 మి.మీ. వర్షపాతం, ఏలూరు జిల్లాలో 37 మి.మీ., బాపట్ల జిల్లాలో 34.9 మి.మీ., కృష్ణా జిల్లాలో 32.4 మి.మీ., గుంటూరు జిల్లాలో 30.3 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. పశ్చిమమధ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర తీరప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని. దక్షిణ కోస్తాంధ్ర దాని పరిసర ప్రాంతాలపై మరో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందన్నారు. శుక్రవారం పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పోలవరం, అనకాపల్లి, కాకినాడ, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.



## టి20 ముంబయి లీగ్‌లో..
# సిక్సర్లతో శివమ్ వీరంగం

**న్యూఢిల్లీ:** టీ20 ముంబై లీగ్‌లో టీమిండియా టీ20 ప్లేయర్ శివమ్ దూబే శివాలెత్తి వీరంగం సృష్టించాడు. ఈ టోర్నీలో అంధేరి ఆర్బ్‌కు సారథ్యం వహిస్తున్న శివమ్ గురువారం ఆకాశ్ టైగర్స్‌తో జరిగిన తొలి సెమీ ఫైనల్లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. ఫలితంగా అతడి జట్టు ఫైనల్స్‌కు దూసుకుపోయింది. ఈ మ్యాచ్‌లో తొలుత బంతితో (3-0-16-1) రాణించిన శివమ్ ఆ తర్వాత బ్యాటింగ్‌లో చెలరేగిపోయాడు. ప్రత్యర్థి నిర్దేశించిన 151 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒంటిచేత్తో తన జట్టును గెలిపించాడు. 26 బంతుల్లో ఓ బౌండరీ, 5 సిక్సర్లతో విరుచుకుపడి అజేయమైన 45 పరుగులు చేశాడు. తద్వారా అతడి జట్టు మరో 9 బంతులు మిగిలిఉండగానే విజయతీరాలకు చేరింది. లక్ష్య ఛేదనలో దూవేకు దివ్యాంశ్ సక్సేనా (34), ప్రసాద్ పవార్ (26), గౌరవ్ జాథర్ (11 నాటౌట్) సహకరించారు. ఈ జట్టు స్టార్ ఆటగాళ్లు ముషీర్‌ఖాన్ (0), అర్జున్ టెండూల్కర్ (13) ఈ మ్యాచ్‌లో నిరాశపరిచారు. అంతకు ముందు ఆకాశ్ టైగర్స్ తరపున ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. కెప్టెన్ సర్ఫరాజ్ ఖాన్ (34), జయ్ గోకుల్ బిస్తా (35) మాత్రమే ఓ మోస్తరు స్కోర్లు చేశారు. మిగిలిన ఆటగాళ్లలో ఒక్కరు కూడా కనీసం 20 పరుగుల మార్కును తాకలేదు. అంధేరి బౌలర్లల అశుతోష్ 2 వికెట్లు తీయగా, అర్జున్ టెండూల్కర్, ముషీర్‌ఖాన్, శివమ్ దూబే, ప్రసూన్ సింగ్, అజయ్ మిశ్రా తలో వికెట్ తీశారు.

# నేటి నుండి మహిళా టి20 వరల్డ్ కప్

## 14న భారత్, పాక్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్



**న్యూఢిల్లీ:** మహిళా టీ20 ప్రపంచ కప్ 2026 కౌంట్‌డౌన్ మొదలైంది. ఇంగ్లండ్ వేదికగా శుక్రవారం నుంచి విమెన్స్ టీ20 వరల్డ్ కప్ జరగబోతున్నది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలోని భారత జట్టు తన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ నెల 14న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో రాత్రి 7 గంటలకు భారత్ తమ పోరాటాన్ని మొదలుపెడుతుంది. ఇప్పటివరకు టీ20 ప్రపంచ కప్ గెలవని భారత్, ఈసారి చరిత్ర సృష్టించాలని యోచిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా గడ్డపై సిరీస్ విజయాలు సాధించి భారత్ తన సత్తా చాటినప్పటికీ, టోర్నీకి ముందు దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లలో ఓటమి జట్టు సన్నద్ధతపై కొన్ని ప్రశ్నలను లేవనెత్తింది. భారత్ గ్రూప్ ఎ లో ఉంది. ఇందులో పాకిస్థాన్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా వంటి జట్లు ఉన్నాయి. భారత జట్టులో షెఫాలీ వర్మ, స్మృతి మంధాన, యాస్తిక భాటియా, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, భారతి ఫుల్మాలి, దీప్తి శర్మ, రాధా యాదవ్, అరుంధతి రెడ్డి, శ్రేయంక పాటిల్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, రేణుకా ఠాకూర్, నందిని శర్మ ఉన్నారు. టాప్ ప్లేయింగ్ ఎలెవన్‌లో షెఫాలీ వర్మ, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, భారతి ఫుల్మాలి, దీప్తి శర్మ, అరుంధతి రెడ్డి, శ్రీ చరణి, శ్రేయంక పాటిల్/ నందిని శర్మ, రేణుకా ఠాకూర్ ఉండే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో జెమీమా రోడ్రిగ్స్ బాధ్యత తీసుకోనుంది ఇంగ్లాండ్ కండిషన్స్‌లో 130.25 స్ట్రైక్ రేట్‌తో రాణించిన రికార్డు ఆమెకు ఉంది. 21 ఏళ్ల లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణి బౌలింగ్‌లో ఖీఎక్స్ ఫ్యాక్టర్‌గా మారవచ్చు. అదే సమయంలో, యాస్తిక భాటియా నెమ్మదైన బ్యాటింగ్, రిచా ఘోష్ ఫామ్ జట్టుకు ఆందోళన కలిగిస్తోంది. స్మృతి మంధాన తన టీ20 అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో 4500 పరుగుల మైలురాయిని అందుకోవడానికి మరో 167 పరుగుల దూరంలో ఉన్నారు. అరుంధతి రెడ్డికి 50 టీ20 వికెట్లు పూర్తి చేయడానికి మరో రెండు వికెట్లు కావాలి. మహిళల టీ20 వరల్డ్ కప్‌లో భారత్ లీగ్ మ్యాచ్‌ల షెడ్యూల్ చూస్తే ఈ నెల 14న డ్జ్‌బాస్టన్ (బర్మింగ్‌హామ్)లో రాత్రి 7 గంటలకు భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగే తొలి టీ20 మ్యాచ్ ప్రారంభం అవుతుంది. 17న భారత్ వర్సెస్ నెదర్లాండ్స్, 21న భారత్ వర్సెస్ సౌతాఫ్రికా, 25న భారత్ వర్సెస్ బంగ్లాదేశ్, 28న భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి.

## ప్లేయర్ ఆఫ్ మంత్ నామినీస్‌లో బంగ్లాదేశ్ హవా

**న్యూఢిల్లీ:** మే నెలకు సంబంధించి ప్లేయర్ ఆఫ్ ది మంత్ నామినీస్ పేర్ల జాబితాలో బంగ్లాదేశ్ ఆటగాళ్ల హవా కనిపించింది. ఈ మేరకు గురువారం ఐసీసీ నామినీస్ పేర్లను ప్రకటించింది. గత నెలలో బంగ్లాదేశ్ జట్టు పాకిస్తాన్‌పై టెస్ట్ సిరీస్ విజయం (2-0తో క్లీన్ స్వీప్) సాధించింది. ఈ సిరీస్‌లో విశేషంగా రాణించిన వికెట్‌కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీం, స్పిన్ బౌలర్ తైజుల్ ఇస్లాం ప్లేయర్ ఆఫ్ ద మంత్ నామినీస్‌గా ఎంపికయ్యారు. ముష్ఫికర్ పాక్‌పై రెండు టెస్టుల్లో 253 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 137 పరుగుల భారీ ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను పూర్తిగా బంగ్లాదేశ్ వైపు తిప్పేశాడు. అలాగే తైజుల్ పాక్‌తో జరిగిన సిరీస్‌లో 13 వికెట్లతో సిరీస్ టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. రెండో టెస్టులో మ్యాచ్ విన్నింగ్ స్పెల్ (6/120) ఇందులో హైలైట్‌గా నిలిచింది. మరో నామినీగా నేపాల్ ఆల్‌రౌండర్ దీపేంద్ర సింగ్ ఎయిరీ ఎంపికయ్యాడు. దీపేంద్ర గత నెలలో ఆడిన వన్డేల్లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో చెలరేగాడు. యుఏఈపై జరిగిన వన్డేల్లో ఓ సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు (యూఎస్ఏపై) సహా 8 వికెట్లు తీశాడు. అతడి ఆల్ రౌండ్ ప్రదర్శన వల్ల నేపాల్ కీలక విజయాలు సాధించింది. ఫలితంగా ప్లేయర్ ఆఫ్ ద మంత్ వార్డుకు నామినేట్ అయ్యాడు. ఇక మహిళల విషయానికి వస్తే ఇంగ్లండ్ బౌలర్ లారెన్ బెల్, పాకిస్తాన్ ఓపెనింగ్ బ్యాటర్ గుల్ ఫెరోజా, న్యూజిలాండ్ బ్యాటర్ మ్యాడీ గ్రీన్ మే నెల ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డుకు నామినేట్ అయ్యారు.



## వన్డే ట్రై సిరీస్‌లో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** ట్రై సిరీస్‌లో భాగంగా శ్రీలంక వేదికగా అఫ్ఘాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో భారత్ జట్టు ఓటమిని చవి చూసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 49 ఓర్లలో 349 పరుగులు చేసింది. ఇక వర్షం కారణంగా అఫ్ఘానిస్తాన్ టార్గెట్‌ను 38 ఓవర్లలో 294 రన్స్‌కి కుదించగా 4 పరుగుల తేడాతో డిఎస్ఎస్ పద్ధతితో అఫ్ఘాన్ విజయం సాధించింది. శ్రీలంకలోని దంబుల్లా స్టేడియం వేదికగా గురువారం జరిగిన వన్డే మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా జట్టు నిర్ణీత 49 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 349 పరుగుల భారీ స్కోర్ చేసింది. వికెట్ కీపర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో 84 పరుగులు చేశగా. కెప్టెన్ తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్ చెరో హాఫ్ సెంచరీతో స్కోర్ బోర్డును ముందు తీసుకెళ్లారు. ఇక తొలిసారి ఇండియన్ టీమ్‌లో చోటు దక్కించుకున్న వైభవ్ సూర్యవంశీ కేవలం 22 బంతుల్లో 44 పరుగులు చేసి అఫ్ఘాన్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచాడు. ఆఫ్ఘానిస్తాన్ బ్యాటింగ్ చేస్తుండగా ఒక్కసారిగా వర్షం కురవడంతో ఇన్నింగ్స్‌ను 38 ఓవర్లకు కుదించింది. 294 పరుగుల టార్గెట్‌ను ఫిక్స్ చేశారు. తర్వాత మళ్లీ బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘానిస్తాన్ 25.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. మళ్లీ వర్షం రావడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఆఫ్ఘానిస్తాన్ 4 పరుగులు తేడాతో భారత్‌పై విజయం సాధించింది. అఫ్ఘన్ కెప్టెన్ ఇమ్రాన్ మీర్, బాహిర్ షా అజేయ చెరో ఆఫ్ సెంచరీతో తమ జట్టును విజయంలో కీలక పాత్ర పోషించారు.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., Renigunta Road, 3rd Mile Stone, Tirupati-517507 Ph. No. 2238770, Fax:: 08772238790, RNI No.64860/9 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు



## ఇరాన్‌పై అమెరికా దాడులు

## యుఎస్ సైనిక స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ ప్రతీకారదాడులు

**వాషింగ్టన్, జూన్ 11:** ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేస్తామని ట్రంప్ చెప్పిన కొద్దిసేపటికే ఆ హెచ్చరికలు వాస్తవ రూపం దాల్చాయి. దీంతో పశ్చిమాసియాలో యుద్ధపు మంటలు తీవ్రమయ్యాయి. ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై దాడులు చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఇవి ట్రంప్ ఆదేశాల మేరకు కేవలం ఆత్మరక్షణ కోసమే చేశామని పేర్కొంది. ఇరాన్‌లోని దక్షిణ ప్రాంతంలో భారీగా పేలుళ్లు జరిగాయి. మినాబ్, బందర్ అబ్బాస్, సిరిక్, టెహ్రాన్ ప్రాంతాలపై అమెరికా దృష్టి సారించింది. మరోవైపు కాల్పుల విరమణ కోసం ఇరాన్ ప్రతినిధులు ప్రాధేయపడ్డారని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనిని ఇరాన్ కొట్టిపారేసింది. ఈ విడతలో దాడులు ముగిసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది.

**సంతకం చేయకపోతే దాడులే**

అమెరికా ప్రతిపాదిత ఒప్పందంపై ఇరాన్ సంతకం చేయకపోతే రేపు రాత్రి దాడులు చేస్తామని అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్లు ఆ దేశ జాతీయ మీడియా సంస్థ పేర్కొంది. దీనికి తగినట్లే ఇరాన్‌లోని స్థావరాలను లక్ష్యంగా చేసుకొంది. మొత్తం 49 తోమహాక్ క్షిపణులను ఈ దాడుల్లో వినియోగించినట్లు పేర్కొంది. ఇరాన్‌కు 64 కి.మీ. దూరంలోని కొన్ని లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు తెలిపింది. దీంతోపాటు ఫైటర్ జెట్లు కూడా దాడుల్లో పాల్గొని పర్షియన్ గల్ఫ్ వద్ద ఇరాన్ రాడార్, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను దెబ్బతీసినట్లు వెల్లడించింది.

**హార్ముజ్ మూసివేత.. బహ్రెయిన్, కువైట్‌పై ప్రతిదాడులు**

అమెరికా దాడులకు ఇరాన్ దీటుగా స్పందించింది. హార్ముజ్ జలసంధిని అన్నిరకాల నౌకలకు మూసివేసినట్లు ప్రకటించింది. రెండు చమురు ట్యాంకర్లపై కూడా ఐఆర్‌జిసి దళాలు దాడులు చేశాయి. వాటికి అమెరికా యుద్ధనౌకలు సాయపడుతున్నట్లు ఆరోపించాయి. మరోవైపు కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలను ఇరాన్ టార్గెట్ చేసింది. బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ఎయిర్‌బేస్, కువైట్‌లోని అలీఅల్‌సలీమ్ ఎయిర్‌బేస్‌లపై డ్రోన్లు దాడి చేసినట్లు ఐఆర్‌జిసి పేర్కొంది.



## మరో భారత్ ట్యాంకర్ జల్‌వీర్‌పై అమెరికా క్షిపణి దాడులు

**న్యూఢిల్లీ,జూన్ 11:** ఇరాన్‌అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారతీయ సిబ్బందితో ప్రయాణి స్తున్న మరో వాణిజ్య నౌక దాడికి గురైంది. ఒమన్‌లోని షినాస్ పోర్టు సమీపంలో ఈ ఘటన జరిగింది. ఈ విషయాన్ని ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం ధృవీకరించింది. ఘటనపై స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం గినియాబిస్సావు జెండాతో ప్రయాణిస్తున్న జలవీర్ ట్యాంకర్‌లో భారతీయ సిబ్బంది ఉన్నారు. దానిపై దాడి జరిగినప్పటికీ అందులోని సిబ్బంది క్షేమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వారం రోజుల్లో భారతీయ సిబ్బందితో ఉన్న నౌకలపై దాడి జరగడం ఇది మూడోసారి. ముందురోజేసెట్టెబెల్లోఅనే ట్యాంకర్‌పై అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలి సిందే. పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. అమెరికా సైనిక హెలికాప్టర్‌ను కూల్చివేయడంతో అమెరికా బలగాలు ప్రతీకార దాడులు చేపట్టాయి. దానికి ప్రతిగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో ఎదురుదాడులు చేసింది. దీంతో గల్ఫ్ ప్రాంతంలో భద్రతా పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయి. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్‌లో ఉన్న అమెరికా స్థావరాలపై దాడి చేసినట్లు ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. జోర్డాన్ అల్ అజ్రక్ ఎయిర్ బేస్‌పై 12 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు ఐఆర్జీసీ తెలిపింది. అక్కడ అమెరికా తన జెట్స్‌ను స్టేషన్ చేసింది. ఎఫ్15, ఎఫ్16, ఎఫ్35 విమానాలు అక్కడ ఉన్నట్లుతెలిసింది.

తమ దాడిలో అమెరి కాకు చెందిన అనేక యుద్ధ విమానాలు ధ్వంసం అయినట్లు ఇరాన్ పేర్కొన్నది. బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఆపరేషన్ చేపట్టినట్లు ఇరాన్ తెలిపింది. భారత సిబ్బందితో ఉన్న నౌకలపై దాడులను కేంద్ర విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అంతర్జాతీయ జలమార్గాల్లో స్వేచ్ఛాయుత రాకపోకలకు భంగం కలగకూడదని స్పష్టం చేసింది. ఉద్రిక్తతలను తగ్గించి, దౌత్య పరమైన పరిష్కారం దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చింది.



## మీనాక్షి నటరాజన్ ఆశలు గల్లంతు

### మధ్యప్రదేశ్‌లో ముగ్గురు బిజెపి అభ్యర్థులు ఎన్నిక: ఇసి ప్రకటన

**భోపాల్,జూన్ 11:** రాజ్యసభ ఎన్నికల్లో బిజెపికి భారీ విజయం దక్కింది. మధ్యప్రదేశ్‌లోని మూడు రాజ్యసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో మూడింటినీ బిజెపి కైవసం చేసుకుంది. 2026 రాజ్యసభ ఎన్నికల్లో మధ్యప్రదేశ్ నుంచి ముగ్గురు బిజెపి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రజనీష్ అగర్వాల్, తరుణ్‌చుగ్, మహేశ్ కేవత్. ఈ మూడింటిలో ఒక స్థానం నుంచి కాంగ్రెస్ మహిళా నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. ఆమె నామినేషన్‌ను ఇసి తిరస్కరించిన సంగతి తెలిసిందే. మీనాక్షి నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో ఆ స్థానం బిజెపికి దక్కింది. నామినేషన్ల తిరస్కరణ ప్రక్రియ పూర్తి కావడంతో పోటీలో మూడు స్థానాలకు ముగ్గురు బిజెపి అభ్యర్థులు మాత్రమే మిగిలారు. దీంతో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇసి ప్రకటించింది. వారికి నియామకపత్రాల్ని కూడా ఇసి అందించింది. నిజానికి ఈ ఎన్నిక ఈ నెల 18న జరగాల్సి ఉంది. కానీ, కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నామినేషన్‌ను ఇసి తిరస్కరించింది. తెలంగాణలో నమోదైన ఒక కేసుకు సంబంధించి ఆమె వివరాలు పేర్కొనలేదని చెబుతూ మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించింది. ఈవిషయంపై బిజెపి తగిన ఆధారాల్ని ఇసికి సమర్పించింది. వాటిని పరిశీలించిన ఇసి మీనాక్షి అఫిడవిట్‌లో తప్పుడు వివరాలు ఉన్నాయని భావించి, ఆమె నామినేషన్ రద్దు చేసింది. ఈ అంశంలో బిజెపి, ఇసి కలిసి కుట్ర పన్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీనిపై కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. 12వ తేదీన సుప్రీంకోర్టులో దీనిపై విచారణ జరగనుంది.

## హార్ముజ్‌లో అమెరికా రహస్య ఆపరేషన్



### 100 మిలియన్ బ్యారెళ్ల చమురును తరలించాం

### ట్రూత్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్, జూన్ 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక సంచలన విషయాన్ని వెల్లడించారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, వ్యూహాత్మకంగా హార్మూజ్ జలసంధిలో తమ సైన్యం ఓ రహస్య ఆపరేషన్ నిర్వహించిందని ప్రకటించారు. గత నెలలో జరిగిన ఈ ఆపరేషన్‌లో భాగంగా 100 మిలియన్ బ్యారెళ్లకు పైగా చమురును సురక్షితంగా తరలించామని, ఈ విషయం ఇరాన్‌కు ఇప్పుడే తెలిసిందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు సరఫరాకు అంతరాయం కలగకుండా చూశామని తెలిపారు. ఓవల్ ఆఫీసులో మాట్లాడిన ట్రంప్, ఆ తర్వాత తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో మరిన్ని వివరాలు పంచుకున్నారు. గత నెలలో హర్మూజ్ జలసంధి గుండా ఆయిల్ ట్యాంకర్లు, ఇతర వాణిజ్య నౌకలు ప్రయాణించేందుకు సహకరించాలని మన గొప్ప యూఎస్‌సైన్యాన్ని నేను ఆదేశించాను. ఈ ప్రయత్నం ఫలితంగా 100 మిలియన్ బ్యారెళ్లకుపైగా చమురు జలసంధిని దాటి బహిరంగ మార్కెట్‌లోకి చేరిందని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. 200కు పైగా వాణిజ్య నౌకలు సురక్షితంగా ప్రయాణించాయని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కారణంగానే అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు (ప్రస్తుతం బ్యారెల్‌కు 8590 డాలర్లు) భారీగా పెరగకుండా నిలకడగా ఉన్నాయని ట్రంప్ తెలిపారు. ఇరాన్ ఆంక్షల కారణంగా చమురు సరఫరాకు ఆటంకం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నామని, మిషన్‌కు ప్రమాదం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని ఇప్పటివరకు గోప్యంగా ఉంచామని ఆయన వివరించారు.

## సెట్టెబెల్లో ట్యాంకర్‌పై దాడి ఘటనలో ముగ్గురు భారతీయ సిబ్బంది మృతి

**న్యూఢిల్లీ,జూన్ 11:** ఒమన్ తీరానికి సమీపంలో అమెరికా బలగాలు జరిపిన దాడిలో ముగ్గురు భారత నావికులు మరణించినట్లు కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. తొలుత వీరు గల్లంతైనట్లు సమాచారం వచ్చినా ఇప్పుడు వారి మరణాన్ని అధికారికంగా ధ్రువీకరించారు. ముగ్గురిలో ఇద్దరి మృతదేహాలు మాత్రమే ఇప్పటివరకు లభ్యమైనట్లు తెలిపారు. పలావు జెండాతో ప్రయాణిస్తున్న సెటెబెల్లో ఆయిల్ ట్యాంకర్‌పై ఈ దాడి జరిగినట్లు సమాచారం. నౌకలో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా వారిలో 24 మంది భారతీయులు ఉన్నారు. మిగిలిన వారిలో ఇద్దరు పాకిస్థాన్‌కు చెందిన వారు, ఓ ఉక్రెయిన్ పౌరుడు, ఓ రష్యా పౌరుడు ఉన్నారు. దాడి తర్వాత 21 మంది భారత నావికులను సురక్షితంగా రక్షించారు. అయితే డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్ కనిపించకుండా పోయారు. తాజాగా వీరు మరణించినట్లు నిర్ధారణ అయింది. రక్షించిన సిబ్బందిని వెంటనే స్వదేశానికి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మృతదేహాలను కూడా త్వరగా భారత్‌కు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఇరాన్ చమురు రవాణాపై అమల్లో ఉన్న ఆంక్షలను ఉల్లంఘించిందనే ఆరోపణలతో అమెరికా సెంట్రల్‌కమాండ్ ఈ నౌకపై దాడి చేసినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధి మీదుగా ప్రయాణించే సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. ఈఘటనను భారత్ తీవ్రంగా ఖండించింది. భారతీయులు ప్రయాణిస్తున్న నౌకపై దాడి జరగడం ఆందోళన కలిగించే విషయమని తెలిపింది. ఉద్రిక్త పరిస్థితులు మరింత పెరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చింది. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధిని పిలిపించి నిరసన వ్యక్తం చేసింది.

## భారతీరాజా మృతిపట్ల ప్రధాని మోడీ సంతాపం



### స్వగ్రామంలో భారతీరాజాకు అంత్యక్రియలు పూర్తి


**న్యూఢిల్లీ,జూన్ 11:** దక్షిణాది చలనచిత్రరంగ దర్శకుడు భారతీరాజా మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భారతీయ సినిమా రంగంలో, ముఖ్యంగా తమిళ చిత్ర పరిశ్రమలో ఆయన ఒక దిగ్గజమని, తన అద్భుతమైన సృజనాత్మకతతో తమిళ సినిమా గమనాన్నే మార్చేశారని ప్రధాని కొనియాడారు. సోషల్‌మీడియాలో మోడీ తన సంతాప సందేశాన్ని పంచుకున్నారు. భారతీరాజా గ్రామీణ జీవనాన్ని, పల్లెటూరి వాతావరణాన్ని వెండితెరపై ఆవిష్కరించిన తీరు అద్భుతమని, అది ఎప్పటికీ ప్రశంసనీయంగా నిలిచిపోతుందని మోడీ పేర్కొన్నారు. ఈ కష్టసమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఓం శాంతి అంటూ ప్రధాని నివాళులర్పించారు. మరోవైపు భారతీరాజా అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన తేనిలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు పూర్తి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. 1977లో వచ్చిన క్లాసిక్ హిట్ 16 వయతినిలే సినిమాతో దర్శకుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించిన భారతీరాజా దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సాగిన సినీ ప్రస్థానంలో 40కిపైగా చిత్రాలను తెరకెక్కించారు.

తమిళ చిత్రసీమలో ఆయన అందించిన విశేష సేవలకుగానూ ఇయక్కునర్ ఇమయంఅంటే దర్శక శిఖరం అనే బిరుదును దక్కించుకు న్నారు. తమిళనాడు దిండుగల్ జిల్లా కొడైకెనాల్ సమీపాన వత్తలగుండు ఘాట్‌రోడ్డులోని ఆయన సొంత ఎస్టేట్‌లో భారతీ రాజా అంత్యక్రియలు పూర్తిచేసినట్లు ఆయన కుమార్తె జనని తెలిపారు. తండ్రి మరణవార్త తెలియగానే మలేసియా నుంచి చెన్నైకు చేరుకున్న ఆమె భారతీరాజా కోరిక మేరకే ఆయన అంత్యక్రియలను ఆయన స్వగ్రామంలో నిర్వహించామని తెలిపారు.

## మాట వినకుంటే బాంబులతో జవాబిస్తాం

### అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్

**వాషింగ్టన్,జూన్ 11:** అణు కార్యక్రమంపై అమెరికా ప్రతిపాదించిన ఒప్పందాన్ని ఇరాన్ అంగీకరించకపోతే దాడులు కొనసాగుతాయని ఆ దేశ రక్షణ మంత్రి హెగ్సెత్ హెచ్చరించారు. అవసరమైతే బాంబులతోనే చర్చలు జరుపుతాం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ విషయంలో తమ కంటే మెరుగైన వారు ఎవరూ లేరని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు ఇంకా ఒప్పందం చేసుకునే అవకాశం ఉందని హెగ్సెత్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన అణు ఒప్పందాన్ని అంగీకరిస్తే పరిస్థితి మారుతుందని ఇరాన్ చర్చలను ఆలస్యం చేస్తోందని ఆరోపించారు. ఫలితంగా అమెరికాఒత్తిడి కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. దౌత్యపరమైన ప్రయత్నాలకు మద్దతుగా సైనిక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అధ్యక్షుడు ఆశిస్తున్న ఒప్పందాన్ని సాధించేందుకు అవసరమైన పరిస్థితులు సృష్టించడమే లక్ష్యమని



పేర్కొన్నారు. ఇరాన్‌తో ఉద్రిక్తతల మధ్య హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలు కొనసాగేందుకు అమెరికా చర్యలు చేపడుతోందని హెగ్సెత్ తెలిపారు. ఇటీవలి సైనిక చర్యలతో ఇరాన్ నౌకాదళం, వైమానిక దళం, వైమానిక రక్షణ వ్యవస్థలు బలహీనపడ్డాయని పేర్కొన్నారు. అవసరమైతే భవిష్యత్తులో కూడా చర్యలుచేపడతా మని హెచ్చరించారు.





## కేరళలో నిఫావైరస్ కలకలం

### కోజికోడ్‌లో ఒకరికి పాజిటివ్

**కోజికోడ్,జూన్ 11:** కేరళ రాష్ట్రంలో నిఫా వైరస్ కలకలం రేపింది. కోజికోడ్ జిల్లాకు చెందిన 43 ఏండ్ల వ్యక్తికి ప్రాథమిక పరీక్షలో వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఆవ్యక్తికి గిడ్డంగిని శుభ్రం చేస్తున్న ప్పుడు ఈ ఇన్ఫెక్షన్ సోకి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తు న్నారు. అతడిని పరీక్షించిన వైద్యులు రోగి శాంపిల్స్‌ను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. పరీక్ష ఫలితాలు నేడు వెలువడే అవకాశం ఉందని, ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కోజికోడ్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. నిఫా పరిస్థితులపై అంచనా వేసి మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో తీసుకోవాల్సిన చర్యలపై నేడు చర్చించనున్నారు. ఎన్‌ఐవి పరీక్ష ఫలితాల ఆధారంగా కంటైన్‌మెంట్ జోన్‌లను ఏర్పాటు చేయడం, రాష్ట్రంలో ఆంక్షలు విధించడంపై నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు. రోగి పలువురితో కలిసి తిరిగినందున ఆరోగ్య శాక అధికారులు ఇప్పటికే కాంటాక్ట్ ట్రేసింగ్ ప్రారంభించారు. కేరళ ఆరోగ్య మంత్రి కె. మురళీధరన్ మాట్లాడుతూ నిఫాపై ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసంర లేదన్నారు.

## భార్యనే కాడెద్దుగా మార్చిన చిన్నరైతు



### వైరల్ విడియోపై స్పందించిన మహారాష్ట్ర సిఎం

**ముంబయి,జూన్ 11:** మహారాష్ట్రలోని మారుమూలగ్రామంలో ఒక సన్నకారురైతు పిడుగు పాటుకు తన ఎద్దుమృతిచెందడంతో ఒక్క ఎద్దుతోపాటు రెండోపక్క తన భార్యనే పెట్టి పొలం దున్నుతున్న వైనం చూపరులను కలిచివేసింది. ఈ దృశ్యాన్ని సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో రాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ తక్షణమే స్పందించడంతో ఆమె కుటుంబానికి న్యాయం జరిగింది. మహిళే ఎద్దు స్థానంలో కాడి మోయాల్సి వచ్చింది. ఖరీఫ్ సాగు నిమిత్తం తన భర్తతో కలిసి పొలాన్ని దున్నేందుకు ఆమె సిద్ధపడింది. ఈ హృదయ విదారక దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తక్షణమే స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. లాతూర్ జిల్లాలోని దేవని తాలూకా బొంబాలి గ్రామానికి చెందిన కౌలు రైతు కాశీనాథ్ గైక్వాడ్‌కు రెండు ఎద్దులు ఉండగా, ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పిడుగు పడటంతో వాటిలో ఒకటి మరణించింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో, కొత్త ఎద్దును కొనుగోలు చేసే స్తోమతలేక ఆ దంపతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఈ క్రమంలో కాశీనాథ్ భార్య హౌసాబాయి గైక్వాడ్, మిగిలిన ఒక్క ఎద్దుతో కలిసి తానూ కాడి మోసింది. తమ ఎనిమిది ఎకరాల పొలాన్ని దున్నడానికి ఆమె సిద్ధమైంది. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో నాయకులు స్పందించారు. ఎన్సీపీ (ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్, శివసేన (యూబీటీ) ఎమ్మెల్సీ అంబదాస్ దాన్వే ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ సాయం కోరారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో బుధవారం లాతూర్ కలెక్టర్ భరత్ నేతృత్వంలో అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి, గైక్వాడ్ కుటుంబానికి కొత్త ఎద్దును అందజేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సుమారు రూ.32,000 నష్టపరిహారాన్ని వారి బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ప్రభుత్వ సాయం అందడంతో హౌసాబాయి ఊపిరి పీల్చుకుంది. పొలం ఎలా దున్నాలో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో ఉన్నాం. ఇప్పుడు మా ఆందోళన తొలగిందని ఆమె కృతజ్ఞతలు తెలిపింది.

## 'గణాంకాలు బాగున్నాయి.. ఐ లవ్ ద్రవ్యోల్బణం': ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 11:** పశ్చిమాసియా ఘర్షణలతో అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణ భయాలు ముసురుకుంటున్నాయి. ఇప్పటికే భారత్ సహా పలు దేశాల్లో ఆ ప్రభావం కనిపిస్తోంది. చమురు మంటలతో అమెరికాలో మే నెల ద్రవ్యోల్బణ గణాంకాలు మూడేళ్ల గరిష్ఠానికి చేరిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. అసలు ఆ భయాలే అవసరం లేదన్నట్టుగా ఆయన మాటాడారు. 'గణాంకాలు బాగున్నాయి. ద్రవ్యో ల్బణం అంటే నాకు చాలా ఇష్టం' అని మీడియాతో వ్యాఖ్యానించారు. అమెరికాలో కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ 4.2 శాతానికి పెరిగింది. ఏప్రిల్ 2023 తర్వాత ఇదే అత్యధికస్థాయి. ఇలాంటి సమయంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికన్లు ఎదుర్కొంటున్న ఆర్థిక నష్టాలను లెక్కచేయని విధంగా ఆయన మాటలు ఉన్నాయని డెమోక్రాట్లు మండిపడుతున్నారు. 'ద్రవ్యోల్బణాన్ని ప్రేమిస్తున్నాని ట్రంప్ చెప్తున్నారు. ఆయన మాటలు ప్రతి ఒక్కరూ చూడాలి' అని డెమోక్రాటిక్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రచారం మొదలుపెట్టింది. నవంబరులో మధ్యంతర ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధ్యక్షుడి వ్యాఖ్యలు ప్రతిపక్ష పార్టీకి అస్త్రంగా మారాయి. ఆయన మాటలను విపక్ష నేతలు వక్రీకరించారంటూ రిపబ్లికన్ పార్టీ నేత మైక్ జాన్సన్ నష్టనివారణకు దిగినా ప్రయోజనం లేకపోయింది.

## ఆ నలుగురి కోసం పాకిస్థాన్ ఆర్మీ వేట

**ముజఫరాబాద్,జూన్ 11:** పాక్ ఆక్రమిత కశ్మీర్ పివోకెలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవల జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో, ఆందోళనలకు నాయకత్వం వహించిన నలుగురు కీలక నేతలను పట్టుకునేందుకు అక్కడి ప్రభుత్వం వేట మొదలుపెట్టింది. వారిని అరెస్ట్ చేయడానికి సమాచారం ఇచ్చిన వారికి రూ.కోటి రివార్డును ప్రకటించింది. ఈ ఘర్షణల్లో భద్రతా సిబ్బందితోపాటు పలువురు పౌరులు మరణించడంతో పరిస్థితి మరింత జటిలంగా మారింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, తీవ్రమైన విద్యుత్ కోతలు, రాజకీయపరమైన అంశాలపై స్థానికుల్లో చాలాకాలంగా అసంతృప్తి పేరుకు పోయింది. ఈ సమస్యలపై పోరాడేందుకు 2023లో ఏర్పాటైన జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జెఎఎసి) ఆధ్వర్యంలో ప్రజలు ఆందోళన బాట పట్టారు. ముజఫరాబాద్ వైపు భారీ పాదయాత్రకు పిలుపునివ్వడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. వెంటనే జాక్ సంస్థను ఉగ్రవాద నిరోధక చట్టాల కింద నిషేధించి, దాని నేతలపై దేశద్రోహం కేసులు నమోదు చేసింది. షౌకత్ నవాజ్ మీర్, ఉమర్ నజీర్ కశ్మీరీ, ఖవాజా మెహ్రాన్ అర్షద్, సర్దార్ అమన్ ఖాన్ అనే నలుగురు ముఖ్య నేతలను పట్టుకోవడమే లక్ష్యంగా అధికారులు గాలిస్తున్నారు. పివోకెలోని రావల్‌కోట్ వంటి ప్రాంతాల్లో నిరసనకారులకు, భద్రతా బలగాలకు మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ హింసలో సుమారు 7 నుంచి 11 మంది మరణించినట్లు అల్ జజీరా, రాయిటర్స్ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు నివేదించాయి. మృతుల్లో నలుగురు భద్రతా సిబ్బంది కూడా ఉన్నారని తెలిపాయి. జాక్ పిలుపునిచ్చిన బంద్‌తో పివోకెలోని మార్కెట్లు, రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించాయి.

**భారత్ స్పందన.. ప్రస్తుత పరిస్థితి:** పివోకెలో పోలీసుల దౌర్జన్యాలపై వస్తున్న వార్తలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మానవ హక్కుల ఉల్లంఘనపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాలని కోరింది. శాంతియుత నిరసనలను అణచివేయ డాన్ని పలు హక్కుల సంఘాలు కూడా ఖండించాయి. ప్రస్తుతం పీవోకే వ్యాప్తంగా ఉద్రిక్త వాతావరణం నెలకొని ఉంది. భారీగా భద్రతా బలగాలను మోహరించి, తప్పించుకున్న నేతల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

## ఆ వార్తల్లో నిజం లేదు..

## టిఎంసి విలీనంపై కాంగ్రెస్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 11:** తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కానుందన్న ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండించింది. అలాంటి చర్చలు ఎక్కడా జరగలేదని స్పష్టం చేసింది. ఈ వార్తలన్నీ పూర్తిగా నిరాధారమని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ కొట్టిపారేశారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశానికి పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, టిఎంసి జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా సమావేవమయ్యారు. ఈ భేటీతర్వాతే రెండు విలీనంపై ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఆ సమావేశంలో జాతీయ రాజకీయ అంశాలపై మాత్రమే చర్చ జరిగిందని వేణుగోపాల్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలను మరింత సమర్థంగా ఎలా లేవనెత్తాలనే అంశంపైనే చర్చ జరిగిందన్నారు. విలీన ప్రతిపాదనగానీ, అలాంటి చర్చలు గానీ, అసలు జరగలేదని స్పష్టంచేశారు.

# చెలి

## నిద్రకీ, వయసుకు సంబంధం..



మనందరికీ తెలిసిన విషయం ఒకటుంది. మన అసలు వయసుకంటే మనకి మనం ఫీలవుతున్న వయసు వేరు అన్నది. దీన్నే సబ్జెక్టివ్ ఏజ్ అంటారు. నిత్యం ఉత్సాహంగా ఉండేవాళ్ళు 55 ఏళ్ళలో ఉన్నా 45లో ఉన్నట్టే ఫీలవుతారు. ఆ మాట బయటకు చెప్పకున్నా సరే. అదే ఎప్పుడూ డీలాగా ఉండేవారు 35 ఏళ్ళలోనూ తమకి తాము 40ల్లో ఉన్నట్టు భావిస్తారు. ఈ తేడా ఎందుకొస్తోంది? ఈ భావనకీ నిద్రకీ ఏదైనా సంబంధం ఉందా? అన్న సందేహం వచ్చింది. ఇటీవల స్వీడన్‌లోని కెరోలిన్‌స్కా వర్సిటీ పరిశోధకులకి. దానిపైన 186 మందితో అధ్యయనానికి నడుం బిగించారు. వాళ్లని రెండువారాలు తొమ్మిదిగంటలపాటు నిద్రపోమ్మన్నారు. అదయ్యాక- ఓ రెండురోజుల పాటు నాలుగంటలే నిద్రపోనిచ్చారు. ఆ రెండు సందర్భాల్లోనూ వాళ్ళ ఉత్సాహాన్నీ, చురుకుదనాన్నీ, తద్వారా వాళ్ల సబ్జెక్టివ్ ఏజ్‌నీ అంచనావేశారు. మొదటి రెండువారాలు కంటి నిండా నిద్రపోయినప్పుడు ప్రతిరోజూ తమ వయసు 0.23 ఏళ్ల (దాదాపు రెండున్నర నెలలు) తగ్గుతున్నట్టు ఫీలయ్యారట ఈ అధ్యయనంలో పాల్గొన్నవారు. అదే నిద్ర తగ్గినప్పుడు వయసు నాలుగున్నరేళ్ళు పెరిగినట్టు భావించారట. దీన్ని బట్టి నిద్రకీ సబ్జెక్టివ్ ఏజ్‌కీ చాలా దగ్గర సంబంధం ఉందని రూఢీ అయ్యిందంటున్నారు పరిశోధకులు. ◻

## చేపల ఫ్రై రుచిగా..



ముందుగా చేప ముక్కలను 20 నిమి షాలు పాలలో నానబెట్టా, తర్వాత పాలు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీచు వాసన తగ్గడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. చేపముక్కలకు మసాలా పట్టించేటప్పుడు కొద్దిగా శనగపిండి లేదా బియ్యప్పిండిని జోడిస్తే.. ఫ్రై కరకలడుతుంది. ఉల్లిపాయల్లో తగినంత తేమ ఉంటుంది కనుక మసాలా పేస్ట్‌ను గ్రైండ్ చేసేందుకు నీళ్ల అవసరం లేదు. దానికి బదులు చెంచా నిమ్మరసం ఉపయోగించవచ్చు.

ఉల్లి, అల్లం, వెల్లుల్లి పేస్టు, పసుపు, కారం ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, ఉప్పు కలిపి ముద్దలా చేయాలి. చేపముక్కలకి ఈ మిశ్రమాన్ని పట్టించి అరగంట ఫ్రిజ్‌లో పెట్టాలి. 4.ఫిష్ ఫ్రై యథాతథంగా చేపలతో చేయొద్దు,

చేపలను ముక్కలుగా కోసి చేస్తేనే భాగుంటుంది. దీనికి ఎక్కువ నూనె అవసరం లేదు. నూనె మరీ వేడిగా ఉంటే నానబెట్టిన చేప ముక్కలు పాత్రకు అంటుకుంటాయి. తగినంత సెగలో వేయించాలి. . ఎక్కువ మోతాదులో చేయాల్సి వస్తే అనీ ఒకసారే వద్దు. కొన్ని కొన్ని ముక్కల చొప్పున వేయించండి. ఎక్కువ మొత్తంలో ముక్కలు వేస్తే నూనె ఎక్కువ పీల్చుకుంటుంది. పైగా ముక్కలు సరిగా వేగవు. చేపముక్కలను రెండు వైపులా బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వహ్వా అనిపించే రుచి రావాలంటే పావుగంట పడుతుంది. ◻

## చులకన చేయొద్దు !



కొంత మంది దంపతుల్దిరూ నింపాదిగా చర్చించు కోరు ఒకరిపై మరొకరు కోపంతో రగిలిపోతారు. ఒకరినొకరు నిందించుకోవడం మొదలుపెడతారు. ఇటువంటి వాతావరణం కుటుంబ సంతోషాన్ని దూరం చేస్తుందంటున్నారు. కాబట్టి.. ఎదుటివారితో మాట కలపడం ఓ కళ. అందులోనూ జీవిత భాగస్వామితో మరింత అపురూపంగా మాట్లాడాలి. అప్పుడే ఆ వైవాహికబంధం సాఫీగా సాగిపోతుంది. అలా జరగలంటే ఎదుటివారికన్నా తామే ఎక్కువ, నాకే అన్నీ తెలుసనే ఆలోచన భార్యాభర్తల్లో ఎవరికీ ఉండ కూడదు. లేదంటే భాగస్వామిపై చులకన భావం పెరుగుతుంది. అలాకాకుండా అవతలి వారిలోని ప్రత్యేకతను గుర్తించి విలువ నివ్వండి. ఇద్దరి మధ్యా అసమానతలకు చోటుండదు.

**నియంత్రించుకోవాలి....** దంపతులు ఏదైనా విషయంపై చర్చించుకున్న ప్పుడు..ఎదుటివారు చెప్పింది నచ్చకపోతే కోపాన్ని ప్రదర్శించొద్దు. కూల్‌గా ఆ సందర్భాన్ని డీల్ చేయడం నేర్చుకోవాలి. స్వీయ నియంత్రణ ఉండాలి. అవతలి వారెందు కలా మాట్లాడుతున్నారని ఆలోచించాలి. ఇలా ఇరువురూ చేస్తే సమస్య తేలికవుతుంది కోపానికీ తావుండదు.

**మృదువైన మాటలతో..** ఏ విషయాన్నైనా చర్చించాలనుకున్నప్పుడు మృదువైన మాటలతోనే సంభాషణ కొనసాగించాలి. ఎదుటివారి అభిప్రాయానికి విలువనిస్తూ, వారు చెప్పేది పూర్తిగా వినాలి. ఆ తర్వాత మీ ఆలోచననీ మృదువుగా చెప్పగలగాలి. ఇది అవతలివారికి ఒత్తిడి కలిగించదు. పైగా ఒకరికొకరు సానుకూలంగా అభిప్రాయాలను పంచుకునే వాతావరణం ఏర్పడుతుంది. ఇక కోపాలకు తావేది?

**అవతలివారి గురించి ఆలోచించి..** భార్యాభర్తల్లో ఏ ఒక్కరు కోపాన్ని ప్రదర్శించినా ఎదుటివారు దాన్ని తగ్గించడానికి ప్రయత్నించాలి. మీరు బాధపడుతూ కూర్చోక. భాగస్వామికి ఎలా అనిపించిందో అన్న కోణంలో ఆలోచించాలి. వారి స్థానంలో ఉండి ఆలోచించాలి. అవతలివారి అర్థమవడమే కాదు. సమస్యా తీరుతుంది. ◻

## భక్తుల ధర్మం మేళ్లు వారికి చేరడం లేదెందుకని!?

ఈ లోకంలో 'ప్రతి విషయం' దానిదంటూ కొన్ని డిమాండ్స్ కలిగి ఉంటుంది. వాటిని పరి పూర్తి చేసినప్పుడే ఆ విషయం ఆధారంగా కలగ వలసిన 'మేళ్ళు కలుగుతాయి'. లేదంటే అది ఫలరహితమై, వ్యర్థమైపోతుంది. ఉదా: మీరు ఒక విద్యాలయంలో చేరారు. అది ఒక ఈవెంట్ మాత్రమే. అంతమాత్రానికే మీకు ఏమాత్రమూ విద్య రాదు. ఆ తరువాత మరొక ఈవెంట్ ఉంటుంది . అది 'కఠోర శ్రమ'తో విద్యను 'అభ్యాసం చేయటం'. ఈ ఉదా: సకల విషయాలకూ వర్తిస్తుందన్నది గమనార్హం! నేటి అధికశాతం ముస్లింలు, "మేము 1.అల్లాహ్ పట్ల, 2.పరలోకం పట్ల, 3.ప్రవక్త పట్ల విశ్వాసం కలిగి, 4. ఆరాధనలు కూడా చేస్తున్నాం. అయినా ఇస్లాం మేళ్ళు మాకు కలగటం లేదేమిటి!?" అనిఆశ్చర్యంగా, విషాదంతో ప్రశ్ని స్తుంటారు. దానికి కారణం ఏమిటంటే రెండవ ఈవెంట్‌ను పాటించక పోవటమే! రెండవ ఈవెంట్ ఏమిటో చూడండి. కేవలం 'అల్లాహ్ పట్ల విశ్వాసం' ఏమాత్రమూ సరిపోదు. దాని 'డిమాండు' అయిన దేవుని 'విధినిషేధాల అను సరణ'ను కూడా 'కఠోర శ్రమ'తో పాటించాలి.

కేవలం పరలోకం పట్ల విశ్వాసం ఏమాత్రమూ సరి పోదు. దాని డిమాండు అయిన 'త్యాగమూ వైరాగ్యము' కూడా 'కఠోర శ్రమ'తో మీ ప్రవర్తనలో తెచ్చు కోవాలి. కేవలం ప్రవక్త పట్ల విశ్వాసం ఏ మాత్రమూ సరిపోదు. దాని 'డిమాండు'అయిన 'సహనమూక్షమాశీలత'లను కూడా 'కఠోర శ్రమ'తో మీ ప్రవర్తనలో తెచ్చు కోవాలి, కేవలం 'ఆరాధనల అమలు' ఏ మాత్ర మూ సరిపోదు. దాని 'డిమాండు' అయిన సత్కర్మలను 'కఠోర శ్రమ'తో ఆచరించాలి.

**ఒక అబద్ధం! ఒక నిజం!!**

ధార్మిక విశ్వాసాలు కలిగి, ఆరాధనలు చేస్తే, ఇస్లాం మేళ్ళు కలుగుతాయన్నది ఒక అబద్ధం. అవి కోరే డిమాండులను కూడా పూర్తిచేస్తేనే ఇస్లాం మేళ్ళు కలుగుతాయన్నది ఒక నిజం". ఈ అబద్ధమూనిజమ్మును గుర్తించకపోతే మీ విశ్వా సాలూ ఆరాధనలు ఫలరహితమై, వ్యర్థమై పోతాయి! ఈ పుస్తకం యావత్తూ ఈ విషయం కేంద్రంగానే సాగింది. అల్లాహ్ మొదటి ఈవెంట్ తో పాటు, దాని డిమాండు అయిన రెండవ ఈవెంట్‌ను కూడా ఆచరించే సౌభాగ్యాన్ని కలిగించుగా!

**ముష్తాఖ్ అహ్మద్ అభిలాష్**

## గాజును మెరిపిద్దాం !

ఆరోగ్య స్పృహ, అలం కరణపై శ్రద్ధ.. ఇంట్లో గాజు వస్తువుల వాడకాన్ని పెంచేశాయి. ఇవి చూడ్డానికి ఎంతందంగా ఉన్నా.. ఇవి ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోతే దుమ్ము, జిడ్డు వంటి వాటితో మరకలు పడతాయి. అలాగని శుభ్రం చేసేటప్పుడు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. అవి పగిలి పోతాయి. అలాకాకూడదంటే ఈ చిట్కాలు పాటించండి మరి..



గాజు వస్తువులను శుభ్రం చేసేటప్పుడు పీచుకి బదులు స్పాంజ్‌ని వాడాలి. దీన్ని వాడేందుకు సబ్బుకి బదులు లిక్విడ్ సోప్ ఎంచుకోవడం మంచిది. చేతులు పట్టని గాజు వస్తువుల్లోకి మెత్తటి ఫోమ్, లేదాకుచ్చుల నబ్రష్‌తో శుభ్రపరిస్తే సరి.. గ్లాస్‌వేర్‌ని క్లీన్ చేయడానికి చన్నీళ్లకు బదులుగా వేడినీళ్లను వాడండి. ఇవి బ్యాక్టీరియాలను సులువుగా తొలగి స్తాయి. గ్రీజు, జిడ్డు మరకల్ని త్వరగా వదలగొడ తాయి. కఠిన రసాయనాలతో కూడిన క్లీనర్లను గాజుపాత్రల్ని కడగడానికి వాడటం మంచిది కాదు. ఇవి వాటికుండే సహజమెరుపుని తగ్గిస్తాయి .బదులుగా వెనిగర్, నిమ్మ, బేకింగ్ సోడా వంటివి వినియోగించొచ్చు. గాజు పాత్రల్ని ఓసారి వేడి నీళ్లలో శుభ్రపరిచి నిమ్మచెక్కలతో రుద్దితే దానిమీదే పేరుకున్న మురికి తొలగిపోతుంది. అంతేకాదు.. ఆహార పదార్థాలు, తేనీటి వాసనలు, మరకలు వంటివీ దూరమవు తాయి. చివరిగా టూత్ పేస్ట్‌ని ఉపయోగించీ గాజు పాత్రల్ని శుభ్రపరచుకోవచ్చు.

## ఒంటరితనాన్ని వదిలించుకుందాం...

**జీవనశైలి, పని ఒత్తిడి కారణాలేవైనా చాలామంది మహిళలను డిప్రెషన్ వేధిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒంటరితనం బాధించ కూడదంటే.. ఈ అలవాట్లు చేసుకోవాలి.**



జీవితం ఎవరికీ పూల పాన్పు కాదు.. ఎదురయ్యే సంఘటనల్ని డీల్ చేసుకునే విధానమే వారిని గట్టెక్కిస్తుంది. అలాకాకుండా అన్నింటికీ ఎవరో ఒకరు తోడు కావాలనుకోవడం, మనసుకి నచ్చిన వారు పక్కనుంటేనే అన్నీ చేయగలను అనుకోవడం వల్ల. మీ ఒంటరి తనం పోగొట్టడానికి ఏవవైనా హాబీలను అలవాటు చేసుకోండి. ఉదాహరణకు మీకు మంచి ముగ్గులు పెట్టడమో, వంట చేయడమో వస్తే.. దానిలోనే ప్రత్యేకత సాధించడానికి ప్రయత్నిం చండి. సామాజిక మాధ్యమాల వేదికగా వాటిని ప్రదర్శిం చండి. ఇవన్నీ మీకో గుర్తింపు తేవడమే కాదు.. ఒంటరితనాన్నీ దూరం చేస్తాయి. నలుగురిలో కలవడానికి బోలెడు మార్గాలు.. వ్యాయామం చేయడానికి రోజూ దగ్గర్లోని యోగా సెంటర్‌కో, పార్కుకో వెళ్లండి. కసరత్తులు మీ ఒంటికి శ్రమనూ, మనసుకు సాంత్వననూ అందిస్తాయి. కొత్త స్నేహాలకూ, ఆలోచనలకూ ఇవి వేదిక అవుతాయి. లేదంటే ఉదయమో, సాయంత్రమో వెళ్లండి క్రమంగా మీలోని ఒత్తిడి దూరమవుతుంది. మీలో ఒంటరితనం అనే భావన రావడానికి మీ చుట్టూ ఉండే వ్యక్తులూ, సమాజం.. ఏదైనా కారణం కావొచ్చు. నిత్యం ఏదో ఒక ప్రతికూల పరిస్థితితో పోరాడాల్సి రావొచ్చు. అంతమాత్రాన మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోవద్దు. ఏ రోజుకారోజు మీలోని ఓ నెగెటివ్ అంశాన్ని అధిగమించాలనే లక్ష్యం పెట్టుకోండి. ఏ విషయంలోనైనా వెనకబడి ఉంటే అందులో పట్టు తెచ్చుకోవడానికి ప్రయత్నిం చండి. ఇవన్నీ మీ ఒంటరితనాన్ని దూరంచేసేవే. ◻

# తెర

## త్వరలో రిలీజ్‌కు వస్తున్న 'సాజు3'



సరికొత్త కంటెంట్‌తో త్వరలో రిలీజ్‌కు వస్తున్న "సాజు3" సినిమా ప్రేక్షకుల్ని అలరి స్తుంది డైరెక్టర్ కృష్ణమాయ స్మామ్రాట్, డీమోన్ పవన్, లిఖిత (రాను బొంబాయికి రాను సాంగ్ ఫేమ్) హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సాజు3". ఈ చిత్రాన్ని లక్ష్మి మ్ కృష్ణ ఫిలింస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.2గా నిర్మాత వి.విజయ నిర్మిస్తున్నారు. నటుడు, దర్శకుడు కృష్ణ మాయ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. రెబల్ స్టార్ ప్రభాస్ "ఈశ్వర్" సినిమాలో కృష్ణమాయ ఫ్రెండ్ క్యారెక్టర్ లో నటించి పేరు తెచ్చుకున్నారు.యాక్టర్ అదిరే అభి మాట్లాడుతూ నెక్స్ ఇయర్ కు ఈశ్వర్ సినిమా పాతికేళ్లకు చేరుకుంటుంది. అప్పుడు ఓ గెట్ గెదర్ పెట్టుకోవాలని, అందుకు కృష్ణమాయ ఇనిషేటివ్ తీసుకోవాలి కోరుతున్నా. ఈశ్వర్ చిత్రంలో మేము ప్రభాస్ ఫ్రెండ్‌గా నటించాం. ఆ మూవీతో మాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రభాస్ ఈ రోజు బిగ్ స్టార్ అయ్యారు. హీరో స్మామ్రాట్ మాట్లాడుతూ ప్రభాస్ మా అందరికీ ఫేవరేట్ హీరో. ఆయన ఈశ్వర్ సినిమా రీ రిలీజ్ కు మేమంతా టీమ్‌గా వెళ్లి థియేటర్స్‌లో సినిమా చూస్తాం. ఈశ్వర్ సినిమా రీ రిలీజ్ సందర్భంగా మా మూవీ ప్రెస్ మీట్ నిర్వహించుకోవడం హ్యాపీగా ఉంది. "సాజు3" సినిమా కంటెంట్ చూసిన ప్రతి ఒక్కరూ మూవీ చాలా బాగుందంటూ చెబుతున్నారు. హీరోయిన్ లిఖిత మాట్లాడుతూ ప్రభాస్ ఈశ్వర్ సినిమా రీ రిలీజ్ సందర్భంగా మా సినిమా నుంచి ట్రిబ్యూట్‌గా ప్రెస్ మీట్ నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. నటి శ్రావణ సంధ్య మాట్లాడుతూ డైరెక్టర్ కృష్ణమాయ నాకు గతంలో రైల్వే స్టేషన్ మూవీలో నటించే అవకాశం కల్పించారు. ఆ సినిమా

## NBK111 'ఎంట్రీ ఆఫ్ ఆన్ ఎరా' గ్లింప్స్ రిలీజ్



NBK111 నుంచి బాలయ్య బర్త్ డే సందర్భంగా కింగ్ ఆఫ్ కేయాస్ 'ఎంట్రీ ఆఫ్ ఆన్ ఎరా' గ్లింప్స్ రిలీజ్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని భారీ కాన్వాస్‌పై రూపుదిద్దు కుంటున్న NBK111 చిత్రం కోసం మళ్ళీ జతకట్టారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్, హైవోల్టేజ్ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామా. ఈ స్టార్ డైరెక్టర్ కాంబినేషన్ నుంచి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూసే ట్రేడ్‌మార్క్ మాస్ మూమెంట్స్‌తో సినిమా అద్భుతంగా అలరించబోతోంది. బాల కృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు బాలకృష్ణ పాత్రను పరిచయం చేసేలా ఈ గ్లింప్స్‌ను రూపొందించారు. 1993 బాంబే అల్లకల్లోల పరిస్థితుల నేపథ్యం లో సాగే ఈ వీడియోలో డార్క్, హింసతో నిండిన ప్రపంచాన్ని చూపించారు. అలాంటి పరిస్థితుల్లో స్టైల్, ఇంటెన్స్, పవర్‌కు ప్రతీకగా బాలకృష్ణ ఎంట్రీ అదిరి పోయింది. డైలాగ్స్ లేకుండానే విజువల్స్ ద్వారా పాత్ర పవర్‌ను అద్భుతంగా చూపిం చారు. దర్శకుడు గోపీచంద్ మలినేని ఈ చిత్రాన్ని భారీ యాక్షన్ సాగాగా మలిచారు. భారీ యంత్రాలు, అగ్నిజ్వాలలు, ప్రాణాంతక ఆయు ధాలు, విధ్వంసకర యాక్షన్ ఎపిసోడ్స్‌తో గ్లింప్స్ అంతా ఉత్కంఠ భరితంగా సాగింది. ప్రతి ఫ్రేమ్ హీరో పాత్ర స్థాయిని మరింత ఎలివేట్ చేసేలా రూపొందిం చారు. ఈ చిత్రంలో బాలకృష్ణ పాత్రను కింగ్ ఆఫ్ కేయాస్‌గా ప్రజెంట్ చేశారు. ఈ గ్లింప్స్ బాలకృష్ణ ఆదరగొట్టేశారు. సరికొత్త మేకోవర్‌లో ఆయన ఎంతో స్టైలిష్‌గా, ఎనర్జిటిక్‌గా, అత్యంత పవర్‌ఫుల్ గా కనిపించారు. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ పాత్రను మరింత ఇంపాక్ట్ ఫుల్‌గా నిలబెట్టింది.

## 'దీవాన' మూవీ ట్రైలర్ లాంచ్



"దీవాన" సినిమాను ఎంత నిజా యితీగా రూపొందించారో ట్రైలర్ తోనే తెలుస్తోంది మాస్ కా దాస్ హీరో విశ్వక్ సేన్..శుభం సినిమా తో మంచి విజ యాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "దీవాన". ఈ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యం పూడి నిర్మిస్తున్నారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్మేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయం కానున్నారు. "దీవాన" సినిమా గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరా బాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, మాస్ కా దాస్ హీరో విశ్వక్ సేన్, ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాయాక్టర్ టోనీ మాట్లాడుతూ గీతా ఆర్ట్స్‌లో వచ్చిన ఎన్నో చిత్రాలను థియేటర్ లో చూసి ఎంజాయ్ చేశాను. ఇప్పుడు ఆసంస్థకొలాబ్రేట్ అయిన మూవీలో నటించడం గర్వంగా ఉంది. ప్రొడ్యూసర్ వాసుదేవ్ కొప్పినేని మాట్లాడుతూ చిన్న ప్పటి సినిమా అంటే ప్యాషన్ ఉండేది. ఎన్నో చిత్రాలు చూస్తూ పెరిగాను. అరవింద్ గతో పరిచయం అయ్యాక ఆయనకు ప్రతి రోజూ ఏదో విషయంలో థ్యాంక్స్ చెబుతూనే ఉన్నాను. ప్రొడ్యూసర్ శ్రీదేవి కార్యంపూడి మాట్లాడుతూ నేను ఆహాలో పనిచేశాను. అక్కడ విశ్వక్ గారిని కొన్నిసార్లు కలిశాను. కొత్త వాళ్లతో కూడా ఆయన ఎంతో ఫ్రెండ్లీగా ఉంటారు. "దీవాన" సినిమా గురించి చెప్పాలంటే ఈ చిత్రానికి మా డైరెక్టర్ శ్రీకాంత్, మ్యూజిక్ డైరెక్టర్ ఈశ్వర్, హీరోయిన్ స్మేహ, హీరో హర్షిత్ నాలుగు ఫిల్లర్స్. ఈ ఫిల్లర్స్ కు పునాదిలా నిలబడ్డారు మా ప్రొడ్యూసర్ వాసుదేవ్. ఆయన ఈ సినిమా కోసం ప్రాణం పెట్టారు.

## ఆలియా భట్ 'ఆల్ఫా' టీజర్ రిలీజ్



ఆలియా భట్ ప్రధాన పాత్రలో యశ్ రాజ్ ఫిల్మ్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తోన్న భారీ యాక్షన్ మూవీ ఆల్ఫా. బుధవారం (జూన్ 10) మేకర్స్ ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో ఆలియా భట్ ఓ హంతకురాలి పాత్రలో నటించింది. టీజర్‌ను గమనిస్తే.. బాబీ డియోల్ తండ్రి పాత్రలో కనిపించారు. తన కుమార్తెను బాబీ చిన్నప్పటి నుంచే హత్యలు చేసే ఓ హంతురాలిగా పెంచి పెద్ద చేస్తాడని అర్థమవుతుంది. అలాగే ఆమె చేసిన భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను కూడా మనం ఇందులో గమనించ వచ్చు. త్వరలోనే ఈ సినిమాలో మరో ప్రధాన పాత్రలో నటించిన శర్వారి పాత్రను మేకర్స్ పరిచయం చేయబోతున్నారు. ఆల్ఫా స్వభా వాన్ని అలవరుచు కున్న ఇద్దరమ్మాయిల కథతో తెరకెక్కిన పాప్‌కార్న్ సినిమా. ఇద్దరు హీరోయిన్స్ ప్రధాన పాత్రధారులుగా ఇప్పటి వరకు యాక్షన్ సన్నివేశాలతో రూపొందింది. థ్రిల్లింగ్, ఎమోషనల్, ఫన్నీ ఎలిమెంట్స్‌తో ఎవరూ ఊహించని మలుపులతో రైడింగ్‌లా ఆల్ఫా సినిమాను రూపొందించారు. 'ఆల్ఫా' మూవీని గ్లోబల్ హిట్ సిరీస్ రైల్వే మెన్ ఫేమ్ శివ్ రవాలి తెరకెక్కిస్తు న్నారు. బాబీ డియోల్, అనీల్ కపూర్ కీలక పాత్రల్లో నటిసు న్నారు. జూలై 3న ఈ మూవీ వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ కానుంది.

## 'అమ్మా... నాకు ఆ అబ్బాయి కావాలి'



జీఎస్ఆర్ మూవీ మేకర్స్ పతాకంపై పవన్ మహావీర్ ను హీరోగా పరిచయం చేస్తూ... ప్రముఖ మహిళా వ్యాపారవేత్త శైలజరెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వినూత్న ప్రేమకథా చిత్రం "అమ్మా... నాకు ఆ అబ్బాయి కావాలి". శివాల ప్రభాకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో వర్షిక, సుహానా హీరో యిన్లు. సుమన్, రావు రమేష్, రాజీవ్ కనకాల, సత్యకృష్ణ, సుజాత తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం టీజర్ రిలీజ్ ఫంక్షన్ హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్ లో అత్యంత ఘనంగా జరిగింది!! ఆంధ్రప్రదేశ్ ఫిలిం డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ భరత్ భూషణ్, నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, ఫెడరేషన్ అధ్యక్షులు వల్లభనేని అనిల్, ఫిలిం చాంబర్ ప్రధాన కార్యదర్శి కే అశోక్ కుమార్, దర్శకుల సంఘం అధ్యక్షులు వీఎన్ ఆదిత్య, సీనియర్ ఫిలిం జర్నలిస్టులు ప్రభు, సురేష్ కొండేటి, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ఈ వేడుకలో పాల్గొన్నారు. "తొలి చిత్రంతోనే అన్ని శాఖల పట్ల అవగాహన పెంచుకున్న శైలుజా రెడ్డి సినిమా నిర్మాణ రంగంలోనూ అసాధారణ విజయం సాధించడం ఖాయమని" అతిథులు ఆకాంక్షి ంచారు."హీరోగా పరిచయమవుతున్న పవన్ మహావీర్‌ను చూస్తుంటే... ఇది అతని తొలి చిత్రం అనిపించ లేదని, అతనిలో అంత ఈజ్

## 'కొత్త మలుపు' నా జీవితంలో కొత్త మలుపు': భైరవి ఆర్ధ్యా



భైరవిఆర్ధ్యాతో మీడియా ప్రతినిధులు స్పెషల్ చిట్‌చాట్

**మీ నేపథ్యం చెప్పండి. అస్సాం నుంచి టాలీవుడ్ వరకు మీ ప్రయాణం ఎలా సాగింది?**

నేను అస్సాంకు చెందిన అమ్మాయిని. మా కుటుంబంలో అమ్మ, నాన్న, చెల్లెలు అందరూ అక్కడే ఉంటారు. చిన్నప్పటి నుంచే సినిమాలు, నటన అంటే చాలా ఇష్టం. తెలుగు సినిమాలు కూడా చూస్తూ పెరిగిన నేను ఒక రోజు నటిగా మారాలనే కల కనడం ప్రారంభించాను.

**'కొత్త మలుపు' సినిమాలో అవకాశం ఎలా వచ్చింది?**

నా చదువుతో పాటు ఆడిషన్స్ ఇవ్వడం మొదలుపెట్టాను. అప్పట్లో నాకు తెలుగు అస్సలు రాదు. అయినప్పటికీ వెనక్కి తగ్గలేదు. దాదాపు రెండు మూడు సంవత్స రాల పాటు నిరంతరం ఆడిషన్స్ ఇస్తూ, తెలుగును నేర్చుకునేందుకు ప్రత్యేకంగా ప్రయత్నిం చాను.

**సినిమాలో మీ పాత్ర చెప్పండి.**

ఈ చిత్రంలో నా పాత్ర పేరు వరలక్ష్మి ్మ. ఆమె కొనసీమకు చెందిన అమాయకమైన గ్రామీణ యువతి. చాలా స్వేచ్ఛగా, మనసు కు నచ్చినట్టు జీవించే అమ్మాయి. సహజత్వా నికి దగ్గరగా ఉండే అందమైన పాత్ర ఇది. నటిగా నాకు మంచి అవకాశాన్ని ఇచ్చిన క్యారెక్టర్.

**కొనసీమ నేపథ్యంలో నటించడం ఎలా ఉంది?** కొనసీమ ప్రకృతి అందాలు నన్ను చాలా ఆకట్టుకున్నాయి. కొబ్బరి తోటలు, అక్కడి సంస్కృతి, ఆహారం అన్నీ నాకు కొత్త అనుభవం.

**ఈ సినిమాలో మీకు ఎదురైన ప్రధాన సవాళ్లు ఏమిటి?**

భాషే పెద్ద సవాలు. తెలుగు నేర్చుకున్న ప్పటికీ గోదావరి ప్రాంత యాసను పట్టు కోవడం అంత సులభం కాదు. అలాగే వర్షాకాలంలో షూటింగ్ జరగడంతో వాతావరణ పరిస్థితులు కూడా కొంత ఇబ్బంది కలిగించాయి.

**తెలుగు సినీ పరిశ్రమ మీ అభిప్రాయం?**

నేను స్కూల్ రోజుల నుంచే తెలుగు సినిమా లకు అభిమానిని. ముఖ్యంగా ఇక్కడి కథలు, భావోద్వేగాలు చాలా బాగుంటాయి.

**హైదరాబాద్‌లో మీకు నచ్చిన విషయం ఏమిటి?**

హైదరాబాద్ అంటే ముందుగా గుర్తొచ్చేది చికెన్ దమ్ బిర్యానీ. నాకు చాలా ఇష్టం. నగర వాతావరణం, ఇక్కడి ప్రజల ఆతిథ్యం కూడా బాగా నచ్చాయి.